TIMES OF VARTHA (27-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/27/2025 6:25 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 27 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 235 పేజీలు 10 వెల : 6/-


# ఉప ఎన్నికలు రావు..

## చేసేదే చెబుతాం.. చెప్పిందే చేస్తాం : అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

> "శాసనసభ 2014 నుంచి 2023 వరకు ఏ సంప్రదాయాలను ఆచరించిందో ఇప్పుడు కూడా వాటినే ఆచరిస్తున్నం. అప్పటి నుంచి చట్టం మారలే.. న్యాయం మారలే.. స్పీకర్ పదవి, విప్ పదవి మారలే.. పాలకపక్షం, ప్రతిపక్షం అట్లనే ఉన్నాయి. రాజ్యాంగం అసలే మారలేదు. ఇంక ఎట్లొస్తయ్ ఉప ఎన్నికలు? సభ్యులెవరూ ఆందోళన చెందవద్దు.." అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
ఆన్‌లైన్‌యాప్‌లు, రమ్మీ, బెట్టింగులు, డిజిటల్ బెట్టింగ్ గేమ్‌లపై కఠినంగా వ్యవహరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం అసెంబ్లీలో పద్దు లపై చర్చ సందర్భంగా శాంతిభద్రతలపై పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలకు ఆయన సమాధానమిస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం కల్పించేవారిని విచారించడం ద్వారా మాత్రమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదన్నారు. పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆ మేరకు చర్యలు తీసుకునేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (సిట్)ను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరైనా బెట్టింగ్ యాప్‌లను ప్రోత్స హించినా, నిర్వహణలో భాగస్వాములైనా వారి పట్ల కఠినంగా వ్యవహ రిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచుతామని హెచ్చరించారు. వ్యసనాలకు తెలంగాణలో తావులేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ చిన్న సంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరి స్తోందని తెలిపారు. నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదని గుర్తు చేశారు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ లైంగిక దాడి ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుస న్నారు. మహిళలపై జరిగిన లైంగిక దాడుల్లో 2020లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. బాధితులపై సానుభూతితో ఉండి, నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతిపక్షాలు దురుద్దేశంతో మాట్లాడుతు న్నాయనీ, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శాంతిభద్రతలు క్షీణించాయని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడుల మాదిరిగా ఆవేశంతో దాడులు చేస్తున్నార ని తెలిపారు. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారని వాపోయా రు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు(బీఆర్ఎస్) వ్యవహరిస్తు న్నారని తెలిపారు. ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుందో చెప్పాలని బీఆర్ఎస్ నేతలను నిలదీశారు. 15 నెల్లుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా

మిగతా 10లో..

# లోక్‌సభ స్పీకర్‌పై రాహుల్ గాంధీ ఆగ్రహం



**న్యూఢిల్లీ:** లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. నేను ఏం చేయకుండా నిశ్శబ్ధంగా కూర్చున్నాను. 7–8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. ' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

# భూభారతితో ఎన్నికలకు వెళ్తాం



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
భూ భారతిపై అసెంబ్లీలో మాటల యుద్ధం కొనసాగింది. ధరణి, భూ భారతి అం శంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ శాసనసభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం సభలో ధరణి , భూ భారతి పై చర్చ ఆ సక్తికరంగా కొనసాగింది. అధికార, విపక్ష నేతల పరస్పర ఆరోపణలతో సభ దద్దరిల్లింది. బుధవారం శాసనసభలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలంపోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన చట్టం ధరణి అని, ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వే స్తామని చెప్పి అలానే చేశామని సభలో స్పష్టం చేశారు. వ చ్చే ఎన్నికల్లో ధరణిని అజెండాగా తీసుకుని ముందుకు వె ళ్తూనే భూభారతి కాన్సెప్ట్‌తో ప్రజల్లోకి వెళ్తామని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ధరణి' బాగుం దో..లేదో అన్న విషయంపై ఇప్పటికే ఇటీవల జరిగిన ఎన్నికల్లో పూర్తి స్పష్టత వచ్చిం దన్నారు. ధరణిలో జరిగిన అక్రమాలు, అన్యాయాలను పల్లా రాజేశ్వర్ రెడ్డి కప్పిపు చ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్

మిగతా 10లో..

# 'కమీషన్ల'పై దద్దరిల్లిన సభ!



- 30 శాతం పర్సంటేజ్‌ల సర్కార్ : కేటీఆర్
- ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి : భట్టి
- కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నాం : ప్యానల్ స్పీకర్ రేవూరి
- కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ సభ్యుల పట్టు
- భట్టి సారీ చెప్పాలని స్పీకర్ పోడియం వద్దకెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- సర్కార్ డౌన్..డౌన్ అంటూ వెళ్లిపోయిన బీఆర్ఎస్ సభ్యులు

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
'కమీషన్ సర్కార్' అంటూ బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్ చేసిన వ్యాఖ్య శాసనసభలో పెద్ద దుమారాన్నే లేపింది. 'మైకు చేతిలో ఉందికదా అని ఇష్టమొచ్చినట్టు మాట్లా డొద్దు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి. ఆధారాలతో చూపించు.. లేకుంటే సభకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పు' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భావోద్వేగ హెచ్చరికతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సవాళ్లు.. ప్రతిసవాళ్లు ఆరోపణలు..

మిగతా 10లో..

# రాయల్స్‌పై నైట్‌రైడర్స్ గెలుపు



## డికాక్ ధనాధన్

రాజస్థాన్ 151/9,

కోల్‌కత 153/2

# ఉగాది నుంచి సన్నబియ్యం..

- ఏప్రిల్‌లో కొత్త రేషన్ కార్డుల జారీ
- 'కాళేశ్వరం' బాధ్యులపై చర్యలు
- అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
తెల్ల రేషన్ కార్డు దారులకు ఉగాది నుంచి సన్న బియ్యం ఇవ్వనున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలి పారు. బుధవారం శాసనసభలో జరిగిన వివిధ శాఖల పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి సమా ధానమిస్తూ.. రాష్ట్రంలో 89.1 లక్షల రేషన్ కార్డులకు ఏటా 24లక్షల మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని అది స్తున్నామని చెప్పారు. అయితే ఆ బియ్యం పక్కదారి పడు తున్నాయనే ఆరోపణల నేపథ్యంలో రాష్ట్రంలోని తెల్లరేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యాన్ని అందించనున్నామని చెప్పారు. రాష్ట్ర జనాభా లో 84 శాతం మందికి ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. బియ్యంతో పాటు త్వరలో ఇతర నిత్యావసర వస్తువులను కూడా చౌకధరల దుకాణాల ద్వారా అందించనున్నట్టు పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికి ఏప్రిల్ నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. భౌతికంగా కార్డుల జారీలో ఆలస్యమైనా పోర్టల్‌లో పేరున్న వారికి సన్న బియ్యాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు. రేషన్‌కార్డు ఉన్న వారు రాష్ట్రంలో ఎక్కడైనా సరుకులు తీసుకునే విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. నీటి పారుదల ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌లో పెట్టిన నిధుల్లోంచి సగం వరకు గత ప్రాజెక్టులకు తెచ్చిన అప్పులు, వాటి వడ్డీలు చెల్లించేందుకే వెచ్చించాల్సి వస్తోం దని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను ప్రభుత్వం సమ దృష్టితో చూస్తోందని తెలిపారు. నిధుల కేటాయింపులో ప్రాంతాల వారీగా ఎలాంటి వివక్షను పాటించడం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉ న్నాయన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. కాళేశ్వరం తప్పిదాలకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమనీ, బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబం ధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు

# మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
మంత్రివర్గ విస్తరణలో తమ సామాజిక వర్గానికి అవకాశం క ల్పించాలని అధిష్టానానికి నిన్న (మంగళవారం) లేఖ రాసిన మాదిగ ఎమ్మెల్యేలు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేసారు. శాసనసభ ప్రాంగణంలో వారు బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని వేర్వేరుగా వారి ఛాంబర్లలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారంతా అధిష్టాన పెద్దలను కలువడానికి ఢిల్లీకి వెళ్తున్నట్టు మీడియాకు వెల్లడించారు. తమ ప్ర యత్నాలు మాదిగలకు మంత్రివర్గంలో స్థానం క ల్పించాలన్నదే తప్ప తాము మరే సామాజిక వ ర్గానికి వ్యతిరేకం కాదని వారు స్పష్టం చేసారు. రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గం జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ ఎంపి టికెట్ల కేటాయింపులో తమకు తగిన ప్రాధాన్యత కల్పించలేదని, ఇటీవల ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికలోనూ తమకు అవకాశం దక్కలేదని మా దిగ ఎమ్మెల్యేలు అడ్లూరిలక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేలు, కాలే యాదయ్య, లక్ష్మికాంతరావు వా పోయారు. తమ సామాజిక వర్గం మొదటి నుం చి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచామని గుర్తు చే సారు. తమ సామాజిక వర్గానికి జరిగిన అన్యా యం భర్తి చేస్తూ కనీసం

మిగతా 10లో..

TIMES OF VARTHA (27-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/27/2025 6:25 AM Page 2



## నిరుపేద చేనేత మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అఖిల భారత పద్మశాలి సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

పుట్టపాక గ్రామంలో పద్మశాలి చేనేత వితంతువు కార్మికురాలు శ్రీమతి పున్న లక్ష్మమ్మ వయస్సు 65 సం.లు. త్రైమో ట్యూమర్ వ్యాధితో తేది. 20/03/2025 గురువారం రోజున పరమ పదించినారు. వీరు తెలంగాణ ప్రభుత్వం జియో ట్యాగ్ నెంబర్ గల మగ్గం నేస్తూ జీవనం గడిపేవారు.అఖిలభారత పద్మశాలి సంఘం ట్రస్టు ద్వారా, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కందగట్ల స్వామి అందజేసిన రూ. 5000/- ల ఆర్థిక సహాయంను యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు-పుట్టపాక మాజీ సర్పంచ్ సామల భాస్కర్ ద్వారా, పద్మశాలి సంఘం పుట్టపాక అధ్యక్షులు గజం హనుమంతు మరియు కార్యవర్గం సమక్షంలో కలసి, వారి కుమారుడైన పున్న చంద్రశేఖర్ దంపతులకు అందజేశారు. ఈ యొక్క ఆర్థిక సహాయం అందజేసినందున వారి కుమారుడు అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ధన్యవాదాలు తెలియజేశారు.సహకరించిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి , యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ చిక్క వెంకటేశ్వర్లు, నూతనంగా ఎన్నిక కాబడిన పద్మశాలి సంఘం పుట్ట పాక కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈయొక్క కార్యక్రమంలో ఎ లి సంఘం గౌరవ అధ్యక్షులు తిరందాసు దశరథ, ప్రధాన కార్యదర్శి గూడెల్లి బాలరాజు, ఉపాధ్యక్షులు గజం వెంకటేశ్వర్లు, కోశాధికారి ఐటిపాముల శంకర్, వంగర శ్రీనివాసరావు, సామల యాదయ్య, కోడి , గజం రమేష్,వాసం మహేష్,పానుగంటి నర సింహారావు,గజం శ్రవణ్ కుమార్,గంజి శంకరయ్య,పొట్టబత్తిని అంబదాస్. తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ శ్రీ హనుమాన్ దీక్ష స్వాముల మహా మండల పూజ కరపత్రలను ఆవిష్కరించిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీ ఆంజనేయ స్వామి దీక్ష స్వాముల 16వ సామూహిక మహా మండల పూజ ,విశ్వశాంతి కొరకు సుదర్శన సహిత అష్టోత్తర 108 శత కుండాత్మక 158 వ మహా యజ్ఞం, శ్రీ ,భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, వడల పూజ, మహోత్సవ బాన్సువాడ మండల మహా పడిపూజ కరపత్రాలను బుధవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం నాడు అంగరంగ వైభవంగా స్థానిక శ్రీ విద్య జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. హనుమాన్ దీక్ష పీఠం పీఠాధిపతులు శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ వారి కనకములచే కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఉదయం 8:15 నిమిషాల నుండి రాత్రి 11:50 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సదా అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకొని, సకాలంలో అధిక సంఖ్యలో హాజరై ,మహా మండల పూజ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి దేవి ఆలయం ప్రధాన అర్చకులు కాశీ సంతోష్ శర్మ, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఎరవాల కృష్ణారెడ్డి, బాన్సువాడ నల్ల పోచమ్మ ఆలయం గౌరవ అధ్యక్షుడు హనుమంత రావు పటేల్ తో పాటు శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శులు అంబిలి పూర్ రాజు స్వామి, పాలకుర్తి దత్తు స్వామి, తో పాటు మండల కన్వీనర్ గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్ స్వామితోపాటు ప్రతినిధులు గోకన్ శంకర్ గౌడ్ స్వామి, కల్లేటి వెంకట రమణ స్వామి, కాల గడ్డ నరేష్ స్వామి ,చంద్రశేఖర్ స్వామి, ఉమేష్ స్వామి, ఏ ల్లగోని సాయి బాబా గౌడ్ తో పాటు హనుమాన్ మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.

## గాంధారి పోలీస్‌స్టేషన్ తరపున రూ.3 లక్షల 20 వేలు అందజేత.



### రవి కుటుంబానికి భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఇటీవల కానిస్టేబుల్ రవి మృతి చెందిన సంగతి అందరికి తెలిసిందే.కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు రోడ్డు ప్రమాదం లో మరణించడం జరిగింది. అయితే మృతి చెందిన రవి కుటుంబానికి భరోసా కల్పిస్తూ గాంధారి పోలీస్ స్టేషన్,మిత్ర వృందం అందరి సహాయ సహకారాలతో నగదు పేనా దాదాపు మూడు లక్షల ఇరవై వేల రూపాయలు జమ చేసి కామారెడ్డి లోని రవి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేయడం జరిగింది. ఇందులో ఎంతో కీలకంగా వ్యవహరించి సాయ శక్తులు ప్రయత్నించిన గాంధారి ఎస్ఐ ఆంజనేయులు అందరూ ప్రశంసల వెల్లువ కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సదశివానగర్ సిఐ సంతోష్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, గాంధారి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# సమాజానికి ఆదర్శనీయం ధర్మ భిక్షం జీవితం..

### తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్

టైమ్స్ అఫ్ వార్తా - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సంస్థాన్ నారాయణపురం జీవితాన్ని అసమానతలు రూపుమాపేందుకు, పేదవర్గాల ఉద్ధరణ, సామాజిక న్యాయం కోసం అంకితం చేసిన మహనీయుడు సర్గీయ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం.ఆయన పోరాటం,నిస్వార్థ సమాజ సేవ నేటి రాజకీయ నాయకులకు,యువతకు గొప్ప స్ఫూర్తి పాఠం.26 మార్చి 14 వ వర్ధంతి సందర్భంగా జనగాం గ్రామంలో ధర్మభికం విగ్రహానికి తుర్క కాశా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ పూలమల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం బడేసాబ్ మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మగాణి ధర్మభిక్షం విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించిన ఆయన కమ్యూనిస్టు యోధుడిగా, రాజకీయ నేతగా అందించిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం రాజ్యంలో రైతులు, కార్మికులపై జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు అని ఈ పోరాటంలో భాగంగా ఆయన ఐదున్నరేండ్లు జైలుశిక్ష అనుభవించారని కార్మికుల హక్కుల కోసం ధర్మభిక్షం అలుపెరగని పోరాటం చేశారనీ



బడేసాబ్ అన్నారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో లక్ష మంది కార్మికులతో చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు. వారికి కూలీ పెంపు,అందాల్సిన సౌలత్తు సాధించారు.అలాగే గీత కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ గీత పనివార్ల సంఘాన్ని స్థాపించి గీత వృత్తిని శాస్త్రీయంగా డెవలప్ చేసి, తాటి, ఈత చెట్ల నీరా నుంచి చక్కెర, బెల్లం, చాక్లెట్లు, కూల్ డ్రింక్స్ వంటి ఉత్పత్తులను తయారు చేయాలని, వాటి ఉత్పత్తిని గ్రామీణ పరిశ్రమగా మార్చాలని కలలు కన్నారన్నారు.తాటి, ఈత చెట్లు ఎక్కుతూ కింది పడిపోయి చనిపోయిన, దివ్యాంగులుగా మారిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా సాధించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారనీ అలాగే తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ భాషల్లో అద్భుతమైన వక్తగా పేరుగాంచిన ధర్మభిక్షం, స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో జర్నలిస్టుగా కూడా పనిచేశారనీ 'మీజాన్', 'రయ్యత్', 'గోల్కొండ' పత్రికలకు తన రచనలు అందించారన్నారు నల్గొండ జిల్లా ప్రజలు ఆయనను మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిపించారన్నారు. ధర్మభిక్షం ఆశయాలు సమానత్వ సిద్ధాంతంపై ఆధారపడి ఉన్నాయి అని అధికార వికేంద్రీకరణ ఉండాలనేది ఆయన ప్రధాన ఆశయం అని సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉండకూడదని, సోదరభావం ఉండాలని భావించారన్నారు. రాజకీయ అధికారాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించాలని, అది కొంతమంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదని ఆయన గట్టిగా నమ్మారని ఈ ఆశయాలే ఆయన్ను ప్రజలకు తమవాడిగా మార్చాయి. ఒక లీడర్గా, సమాజ సేవకుడిగా ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన ఆయన నేటితరానికి ఒక గొప్ప మార్గదర్శి అని యువత,రాజకీయ నాయకులు,సమాజ సేవకులు కామ్రేడ్ ధర్మ భిక్షం ను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందు ఉండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,నారాయణపురం మండలం యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలి

### సిపిఎం డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలని సిపిఎం డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక నెరవేర్చలేని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా అమలు చేయకపోగా గత ప్రభుత్వం ఖజానా మొత్తం ఖాళీ చేసి పోయిందని సంపద సృష్టించి ప్రజలకు పెంచాలి అంటే నిధులు సరిపోవటం లేదని కేసీఆర్ చేసిన అప్పులే తీర్చడానికి వచ్చిన నిధులు సరిపోతున్నాయని కలబోలు కబుర్లు చెబుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ నేటి వరకు కూడా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు అధికారంలోకి రాగానే వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని తప్పుడు వాగ్దానాలు చేశారన్నారు అంతే కాకుండా ఐదు ఎకరాల లోపల రైతు భరోసా ఎకరానికి 10,000 వేస్తామన్నారు నేటి వరకు కూడా అది మొదలు పెట్టలేకపోవడం, మహిళలకు 2500,నిరుద్యోగుల భృతి, ఉపాదా మీ కూలీలకు 12500 ఏడాదికి. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక అబద్ధాలు చెప్పి అధికారం దక్కించుకున్న తర్వాత ఈ హామీలు నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేయాల్సి వస్తుందని ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు చింతకాని తాసిల్దార్ కు వినపత్రం అందించి 12 రకాల డిమాండ్లను



తాసిల్దార్ అందించారు ఇందులో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరగా తాసిల్దార్ అనంతరాజు జాయింట్ కలెక్టర్కు తో సెలవానిలో మాట్లాడగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతి ఇచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మునికుంట్ల సుబ్బారావు, వందనం మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు రాఘవరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, మండల కమిటీ సభ్యులు మద్దిని బసవయ్య, మడిపల్లి కిరణ్ బాబు, నన్నక కృష్ణమూర్తి ,గడ్డం రమణ, నాగులవంచ గ్రామ సిపిఎం కార్యదర్శి రౌతు అప్పారావు, ఆలస్యం రవి లింగం కోటేశ్వరరావు, మాదిని రవి ,నక్కన బోయిన శాంతారావు పాల్గొన్నారు.

# యోగిత రాణ నెలకొల్పిన మానవతా సదన్ జాతీయస్థాయిలో ప్రత్యేకతను చాటుకుంటుంది

- అభ్యున్నతికి పాటుపడుతుండడంతోనే ఉన్నత చదువులు
- ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తరపున కృషి
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



అనాధ బాలలను అన్నివిధాలుగా ఆదుకునేందుకు వీలుగా ఇదివరకు జిల్లాలో కలెక్టర్ గా కొనసాగిన ప్రస్తుత రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా తన హయాంలో 2016లో నెలకొల్పిన మానవతా సదన్ రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యేకతను చాటుకుంటోందని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. డిచ్పల్లి లోని మానవత సదన్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సదన్ లోని బాలలను, సిబ్బంది తమ సొంత బిడ్డలుగా చూసుకుంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతుండడం వల్ల అనేకమంది ఇంజినీరింగ్ వంటి ఉన్నత చదువులు చదువుతున్నారని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను, జిల్లా యంత్రాంగం తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఐ.ఎ.ఎస్, ఐ.పీ.ఎస్ లుగా కూడా రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణ, అంకిత భావం, ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. తాము అనాథలం, తమకు తల్లితండ్రులు లేరు అనే భావన పిల్లల దరి చేరకుండా వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు సమకూర్చేందుకు జిల్లా యంత్రాంగం చొరవ చూపుతోందని, ఈ దిశగా డిచ్పల్లి టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా ముందుకు వచ్చి తోడ్పాటును అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరినప్పుడే మానవతా సదన్ ఆశయాలు, లక్ష్యాలు పూర్తి స్థాయిలో నెరవేరినట్లు అవుతాయని అన్నారు. అన్ని రంగాల్లో సత్తా చాటుతూ ఇతరులకు ఆదర్శంగా నిలువాలని సూచించారు. సదన్ నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వాటిని పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సదన్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మానవతా సదన్ లైజనింగ్ ఇంచార్జ్ సుధాకర్, కేర్ టేకర్ రమేష్, టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్, రిషా, రోడ్ సేఫ్టీ విభాగం అధికారి హర్ష, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్, జైతపూర్ సొసైటీల్లో కొనసాగిన మహాజన సభలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో జాన్కంపేట్ సొసైటీలో బుధవారం విండో అధ్యక్షుడు మిద్దెనరేందర్ అధ్యక్షతన సింగిల్ విండో మహాజన సభను నిర్వహించారు.ముందుగా కార్యదర్శి గంగారెడ్డి జమా ఖర్చుల లెక్కల వివరాలను సంఘ సభ్యులకు, రైతులకు చదివి వినిపించారు.ఈ సమావేశంలో పలువురు రైతులు పలు సమస్యలను సభలో లేవనెత్తారు.మండలంలో వరి కోతలు ప్రారంభమ య్యాయని కావున సొసైటీ ఆద్వర్యలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించాలని రైతులు కోరారు.ఇందుకు స్పందించిన అద్యక్షులు త్వరలోనే గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈసభలో 2లక్షలఋణం ఉన్న రైతుల రుణమాఫీ చేయాలని,సొసైటీస్థలంలో గోదాము నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరుకు, సొసైటీ ఆధ్వర్యంలో ధర్మకాంట ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయింపు చేయాలని, ఎన్డిసీసీబీ బ్యాంకు బ్రాంచ్ వెంటనేమంజూరు చేయాలని కోరుతూ సభ్యులు, రైతులు తీర్మాణాలు చేశారు.ఈ మహాజన సభలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్, డైరెక్టర్లు ఓర్సు సాయిలు, గడ్డసాయిలు, బిల్లసాయిలు, చిన్నలక్ష్మి , సంఘ సభ్యులు,రైతులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, సొసైటీ సెక్రటరీ గంగారెడ్డి, సంఘ సిబ్బంది ప్రవీణ్, నర్సయ్యలు పాల్గొన్నారు.

జైతపూర్ మహాజన సభలో.. : జైతపూర్ సొసైటీలో చైర్మన్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన సభలో ముందుగా.. గడిచిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లావాదేవీలపై చర్చించారు. అనంతరం రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, సంఘ అభివృద్ధిపై రైతుల సమక్షంలో చర్చించారు.అలాగే ఎమ్మెస్సిఫారంలో సొసైటీ కొరకు గోదాం నిర్మాణం చేపట్టాలని సభ్యులు, రైతులు తీర్మానించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధన్వాల్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, సొసైటీ కార్యదర్శి సుభాష్, సిబ్బంది, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/27/2025 6:25 AM Page 3



# గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో పరీక్షల ఫీజులను తగ్గించాలి

**పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజులను తగ్గించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో పరీక్షల విభాగం అధిపతి డాక్టర్ భారత్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగారత్నం, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పురుషోత్తం లకు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో దాదాపు 90 శాతం మంది పేద మధ్య తరగతి విద్యార్థులు చదువు కుంటున్నారని, గతంలో కంటే రెండింతలు అధికంగా ఫీజులు నిర్ణయించడం వలన విద్యార్థులు కొందరు అప్పులు చేసి చెల్లిస్తున్నారని, మరికొందరు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క బ్యాక్ లాగ్ సబ్జెక్టుకు 700 రూపాయలు తీసుకుంటు న్నారని,రెగ్యులర్ పరీక్షల సెమిస్టర్ ఫీజులు 1400 నుంచి 1600 వరకు వసూలు చేస్తున్నారని, ప్రైవేటు కళాశాలల మాదిరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విధంగా ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు.ఫీజుల నిర్ణయించే అధికారం గిరిరాజ్ కళాశాలకు ఉందని,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధిక మొత్తంలో ఫీజుల వసూలు చేయడం సరైనది కాదని, బ్యాక్ లాగ్, రెగ్యులర్ ఫీజులను వెంటనే తగ్గించాలని, పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజుల విషయంలో తగిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎగ్జామ్ ఫీజు చెల్లించేందుకు ఆరు రోజులు మాత్రమే అవకాశం ఇచ్చారని, ఇందులో రెండు రోజులు సెలవులే వస్తున్నాయని కావున ఎగ్జామ్ ఫీజు డేట్ పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో దేవిక, సాయి కిరణ్,విజయ్,అరవింద్, ప్రవీణ్, జై, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నీటి పర్యంతమైన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయ్ పేట్ సొసైటీఉపాధ్యక్షులు అంబర్ సింగ్ నిన్న గుండె పోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకుని బుధవారం అంబర్ సింగ్ స్వగ్రామం రాంపూర్ తండాకి వెళ్ళి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన పోచారం శ్రీనివాసరెడ్డి .అంబర్ సింగ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీట పర్యంతమయిన పోచారం శ్రీనివాసరెడ్డి అనంతరం అంబర్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్న పోచారం. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం తో పాల్గొన్నారు.

## నేడు మొండిసడక్ వీక్లి మార్కెట్ వేలం

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలం లోని మొండి సడక్ -నర్సాపూర్ లో జరిగే విక్లీ మార్కెట్ వేలం నేడు నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధి లోని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వేలం లో పాల్గొనాలని కొరకు.ఉదయం 10 గంటలకు మొండి సడక్ గ్రామ పంచాయతీ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు

## నవోదయలో సీటు సాధించిన కే.టి.ఎస్ విద్యార్థులు

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి





గాంధారి మండల కేంద్రంలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన స్కూల్ విద్యార్థులైన సి. ఎచ్ దేవన్స్, భూక్యా వైష్ణవి లు నవోదయ పరీక్ష రాసి అందులో సీటు సాధించినట్లు కే. టి. ఎస్ ప్రిన్సిపాల్ పరుశురాం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఇష్టపడి చదువుతే ఏదయిన సాధ్యమవుతుందని పాఠశాల తరపు నుండి వారికి ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా వీరికి ఉపాధ్యాయులు ఎంతో ఓపికతో నవోదయ లో సీటు సాదించాలంటే దానికి ప్రణాళిక బద్ధమైన రూపకల్పన చేసి చదివించడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. తమ పాఠశాల కు పేరు తెచ్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ జగదాంబ శ్రీ సేవాలాల్ మహారాజ్ పదకొండు రోజుల మాల ధరణ



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

లింగంపేట్ మండలం లోని కొండాపూర్ తండా లో ఉన్న ఆలయంలో శ్రీశ్రీ జగదాంబ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ మాల ధరణ గురుస్వామి సురేందర్ మహారాజ్, పరశురామ్ మహారాజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజు 12 మంది పదకొండు రోజుల మాల ధరణ వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు తమ భక్తిని చాటుకోవడానికి ఆధ్యాత్మిక సాధన చేయడానికి వేసుకునే ఒక దీక్ష అని పేర్కొన్నారు. ఈ మాలధారణ వేసుకోవడం వల్ల మాకు మా కుటుంబ సభ్యులకి సుఖ శాంతులతో ఉంటామని నమ్మకం తో వేసుకోవడం జరుగుతుంది అని వారు తెలిపారు. ఈ మాల ధరణ ముగింపు శ్రీ రామ నవమి రోజు మహారాష్ట్ర లో ఉన్న పొరదేవి లో ఉన్న ఆలయంలో పిఠదిపతి ఆయన బాబు సింగ్ మహారాజ్, మరియు కొత్తపల్లి ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో తీయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో భక్తులు మరియు ఆలయ పూజారి పాల్గొన్నారు

## రూ,7,64,000పలికిన గాంధారి తైబజార్ వేలం..

**రూ. 3,50,000 పలికిన గాంధారి దాఖల చిట్టీ వేలం**

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి




గాంధారి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రోజు ఉదయం 11:30 గంటలకు గౌరవ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ గాంధారి రేణుక చవాన్ అధ్యక్షతన 2025-26 సంవత్సరం నకు తైబజార్, దాఖల చిట్టి వేలములు నిర్వహించరు. తైబజర్ వేలములో (8) మంది పాటదారులు పాల్గొన్నారు. ఇందులో చివరి పాటదారుగా గడ. రాజేష్ కుమార్ 7,64,000కు వేలంపాట పాడి తైబజార్ దక్కించుకున్నారు.దాఖల చిట్టి వేలము లో (8) మంది పాటదారులు పాల్గొన్నారు. ఇందులో చివరి పాటదారుగా వాడి శ్రీధర్ 3,50,00కు వేలంపాట పాడి దాఖల చిట్టి వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీ లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్ గారు, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులుగారు, సంగాని బాబా,గడ శంకర్, గాండ్ల లక్ష్మణ్ , ముస్తఫా,తూర్పు సంతోష్, పత్తి సాయిలు, గంగి రవి,రెడ్డి రాజులు,గ్రామపంచాయతీ సిబ్బంది మూర్తి,రవి, వంశీ, ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత**

**బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ల ఆదేశాల మేరకు బుధవారం బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నెంబర్ 2 ఇంక్లైన్ బస్తీలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. ప్రజలు మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన, రవాణా చేసిన తమకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈసందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలు, 03 ఆటోలను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్, తాళ్ళ గురిజాల ఎస్ఐ రమేష్,నెన్నెల ఎస్ఐ ప్రసాద్,సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తాము అని మండల వ్యవసాయ అధికారిని కమల తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళ రైతులకు 50 శాతం ఇతర మహిళ రైతులకు 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడం జరుగుతుంది అని తెలిపారు పిట్లం మండలానికి బ్యాటరీతో నడిచే పంపులు 5, పవర్ స్ప్రేయర్స్ పంపులు 5, రోటవేటర్ 3, విత్తనాలు ఎరువులు వేసే యంత్రం 1, ట్రాక్టర్ తో నడిచే పరికరాలు 4, కేటాయించబడినది అని తెలిపారు. కేవలం మహిళా రైతులకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు దీని కోసం రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్, జిరాక్స్ ఫారం తో పాటు కలిపి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈనెల 31వ తేదీ లోపు ఇవ్వాలని వ్యవసాయ అధికారిని కమల తెలిపారు.

## పోతంగల్ మండల మాల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆదేశాల మేరకు బాన్స్వాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మిర్జాపురం సాయన్న ఆధ్వర్యంలో బుధవారం పోతంగల్ మండల మాల సంఘం కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.పోతంగల్ మండల మాల సంఘం అధ్యక్షులు జ్యోతి పాల్, గౌరవ అధ్యక్షులు నిమ్మల దిగంబర్,, ఉపాధ్యక్షులు వ్యాపారి లక్ష్మణ్, సుభాష్,ప్రధాన కార్యదర్శి కాలే సాయిలు , సహాయ కార్యదర్శి సోంపూర్ రాజేందర్, బేగరి కృష్ణ, యువజన విభాగం అధ్యక్షులు సొంకాంబ్లె యాదు,సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రావు , కోశాధికారి నిమ్మల రమేష్ , సలహాదారులు కాంబ్లె ప్రకాష్, కాషావార్ భీమ్ రావు, హంస రాజ్, ప్రకాష్,సభ్యులు రామోజీ రాములు, వాగ్మరే రాజు, అర్జున్, రాంచంధర్, విలాస్ కాలే యాదవ్ రావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నవోదయ పరీక్షలు స్థానం సంపాదించిన సన్ రైస్ పాఠశాల విద్యార్థి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మంగళవారం విడుదల చేసిన నవోదయ పరీక్ష ఫలితాల్లో బీర్కూర్ సన్ రైజ్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఐదో తరగతి విద్యార్థినిలు సమీక్ష నవోదయ పాఠశాలకు ఎంపిక అయ్యారు. ఈ మేరకు బీర్కూర్ మండల విద్య వనరుల కేంద్రం లో ఎంపిక అయిన విద్యార్థులను ఎంఈవో వెంకన్న సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల రాజశేఖర్,రజిత, శ్రీనివాస్, సల్మాన్,ఇతరులు ఉన్నారు.

## ఆపనా హస్తం కోసం ఎదురుచూస్తున్న బాన్సువాడ వాసి...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణం సంగమేశ్వర కాలనీ కి చెందిన వ్యక్తి మంచి వ్యక్తిత్వం అందరితో చలాకిగా మాట్లాడే సంగమేశ్వర్ కొన్ని సంవత్సరాలుగా భార్య మానసిక స్థితి బాగో లేకున్నా పట్టణంలో టీవీల రిపేర్ చేస్తూ ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ఇంటి పెద్దగా భారం మోస్తూ ఇంటిని నెట్టుకొచ్చే సంగమేశ్వర్ కు ఇప్పుడు వీధి వక్రీకరించింది. నరాల బలహీనతొ కుడి కాళ్ళు ఇన్ఫెక్షన్ సోకడంతో అతనికి మెరుగైన చికిత్స అందించాలంటే 3 లక్షల వరకు ఖర్చు అవడం జరుగుతుంది. పరిస్థితి విషమించడంతో చికిత్స అందించకుంటే కాళ్ళు తొలగించే పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు తెలిపారు. ఆయన ఇప్పుడు ఆపనా అస్తం కోసం వేయికండ్లతొ వేచి చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి దయనిక స్థితిలో ఉన్న సంగమేశ్వర్ తనను ఆదుకోవాలని కోరుతున్నారు. చికిత్స కోసం సహాయం చేయాలని ఆపనా హస్తం కోసం ఎదురుచూస్తున్నారు..

## జిల్లా జడ్జి చేతుల మీదుగా వాటర్ డిస్పెన్సర్ల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కోర్టు ఆవరణంలోని బార్ అసోసియేషన్ హాల్ లో వాటర్ డిస్పెన్సర్లను జిల్లా జడ్జి సునీతా కుంచాల తో కలిసి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం జిల్లా జడ్జి సునీతా కుంచాల మాట్లాడుతూ న్యాయవాది బాబు వాటర్ డిస్పెన్సర్స్ అధించడం అభినదనీయమని, వేసవి కాలంలో ఈలాంటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం కక్షిదారులు న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. న్యాయవాది జేవిఆర్ బాబు తన తండ్రి స్వర్గీయ లక్ష్మీరాజ్యం (పూర్వ న్యాయవాది) తల్లి అనసూయ జ్ఞాపకార్థం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ కి నాలుగు వాటర్ డిస్పెన్సర్ డొనేట్ చెయ్యడం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ న్యాయవాది జె వి ఆర్ బాబుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి వసంత్ రావు, న్యాయవాది జేవీఆర్ బాబు, చార్టెడ్ అకౌంటెంట్ సవిత, సీనియర్ అడ్వకేట్స్ ఆర్. జగదీశ్వర్ రావు, కిరణ్ కుమార్ గౌడ్, ఆర్. రాజలింగం, జీ. వి. కృపాకర్ రెడ్డి, రాజ్కుమార్ సుబేదర్, విశ్వక్ సేవ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్సర హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

హైదరాబాద్: నగరంలోని సరూర్‌నగర్‌కు చెందిన అప్సర హత్య కేసులో కోర్టు తీర్పు వెలువరించింది. 2023లో సంచలనం సృష్టించిన ఈ కేసులో నిందితుడు సాయికృష్ణకు జీవితఖైదు విధించింది. పెళ్లి చేసుకోవాలని అడినందుకు సాయి కృష్ణ అనే పూజారి అప్సరను దారుణంగా హత్య చేసి.. ఆమె మృతదేహాన్ని డ్రైనేజీలో పూడ్చిపెట్టాడు. ఆపై ఏమీ తెలియనట్లు ఆమె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు అతడే అసలు నిందితుడని తేల్చారు. అప్పటి నుంచి ఈ కేసు విచారణ జరుగుతోంది. తాజాగా సాక్ష్యాధారాలను పరిశీలించిన రంగారెడ్డి కోర్టు నిందితుడికి జీవితఖైదు విధించడంతో పాటు.. సాక్ష్యాలు తారుమారు చేసినందుకు మరో ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
27-03-2025



# 315 కిలోల నకిలీ విడి పత్తి విత్తనాలు పట్టివేత

### నకిలీ పత్తి విత్తనాల కట్టడికి పటిష్ట చర్యలు

### బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మొత్తంలో 315 కిలోల నకిలీ విడి పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితులను, కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల సర్కిల్ పరిధిలోని దేవపూర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన నకిలీ పత్తి విత్తనాల కేసులో గుడిమల్ల చంద్రయ్య, కూనారపు బాలకృష్ణ, మహమ్మద్ సాహెబ్ జానీ, ముల్కల సుధీర్, గోవిందుల శంకర లను అదుపులోకి తీసుకోగా, పరారీలో ఉన్న అబ్దుల్ రజాక్ కోసం రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, డిఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ రావు, ఐపిఎస్ ల సూచనల మేరకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి, అబ్దుల్ రజాక్ కోసం గాలింపు నిర్వహించగా, బుధవారం రజాక్ ను మందమర్రి పట్టణంలో అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. విచారణలో రజాక్ నేరాన్ని అంగీకరిస్తూ, గుజరాత్ నుండి నకిలీ పత్తి విత్తనాలు తీసుకొచ్చి, రైతులకు అమ్మడం జరుగుతుందని తెలిపారు. ఇంతకుముందు పట్టణానికి చెందిన జానీ, చంద్రయ్య, బాలకృష్ణ లకు పత్తి విత్తనాలు అమ్మానని, వారికి అమ్మిన తర్వాత పట్టణానికి చెందిన కాశిపాక తిరుపతి సహాయంతో మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన బొలిశెట్టి జనార్ధన్ నకు సైతం ఏడు సంచులలో 315 కిలోల పత్తి విత్తనాలు అమ్మిన అని అన్నారు. రజాక్ ఇచ్చిన సమాచారం మేరకు పట్టణానికి చెందిన కాశీపాక తిరుపతి, అదేవిధంగా పొన్నారం నకు చెందిన బొలిశెట్టి జనార్ధన్ లను



అదుపులోకి తీసుకొని విచారించగా, విచారణలో జనార్ధన్ కొనుగోలు చేసిన పత్తి విత్తనాలను తిరుపతి సహాయంతో దేవాపూర్ లోని చింతగూడ గ్రామంలో సల్పల వాగు పక్కన దాచి, అవసరం ఉన్నవారికి అమ్ముతున్నామని నేరాన్ని అంగీకరించారని తెలిపారు. అనంతరం సంఘటన స్థలానికి వెళ్లి, తనిఖీలు నిర్వహించగా, అక్కడ 7 సంచుల్లో 315 కిలోల నకిలీ పత్తి విత్తనాలు లభ్యమయ్యాయని, వాటి విలువ సుమారు 7,87,500 రూపాయలు ఉంటుందని తెలిపారు. కాసిపేట మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్ రెడ్డి పంచనామ అనంతరం నిందితులైన నిర్మల్ జిల్లా బైంసా పట్టణానికి చెందిన అబ్దుల్ రజాక్, మందమర్రి పట్టణానికి చెందిన కాశిపాక తిరుపతి, మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన బొలిశెట్టి జనార్ధన్ లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈకేసులో గతంలో స్వాధీన పరుచుకున్న 50 కిలోల నకిలీ విడి పత్తి విత్తనాలు 1,25,000 విలువ చేయగా, మొత్తం ఈ కేసులో 365 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వీటి విలువ 9,12,500 ఉంటుందని తెలిపారు. అదే విధంగా నకిలీ పతి విత్తనాలను సరఫరా చేయడానికి ఉపయోగించిన ఆటో (టిఎస్ 19టి 1712)ను సైతం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి సారవంతం కోల్పోయి, రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని, పర్యావరణం పై సైతం ప్రభావం చూపే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ గ్లైపోసిట్ నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్, డిఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ రావు, ఐపిఎస్ ల ఆదేశానుసారం ప్రజలు ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన, కొన్న, సరఫరా చేసిన, నిల్వ ఉంచుకున్న వారి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నకిలీ పత్తి విత్తనాల సమాచారం గురించి ఎవరికైనా తెలిసిన వెంటనే దగ్గర్లోని పోలీసులు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా గా ఉంచబడతాయన్నారు. బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పత్తి విత్తనాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటివరకు ఐదు కేసులలో పలువురు నిందితులను అదుపులోకి తీసుకొని, కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతూ,సరఫరా చేస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ముఠాను నకిలీ పత్తి విత్తనాలతో సహా ఎంతో చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐఎస్ రాజశేఖర్,దేవపూర్ ఎస్ఐ ఏ ఆంజనేయులు, కాసీపేట మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబులు పున్నం చందు, గుణవంత్ రావు, కానిస్టేబుల్ సంపత్, రాకేష్, మహేష్, సమ్మయ్య, సురేందర్, షఫీ, రవి, తిరుపతి, హోంగార్డ్ సిబ్బంది తిరుపతి, రమేష్ చంద్ర, మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 23న పెళ్లి..
## మార్చ్ 25న కనిపించని లోకానికి నవవధువు

### పెళ్లి ఇష్టం లేక ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ యువతి...



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

కాళ్లకు రాసిన పారాణి ఆరకముందే ఓ నవ వధువు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కామారెడ్డి జిల్లాలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు ఆ అమ్మాయి అభిప్రాయాలు తీసుకోకుండా పెళ్లి ఇష్టం లేక తల్లిదండ్రులకు చెప్పినప్పటికీ వినిపించుకోకుండా పెళ్లి చేయడంతో నెల రోజులకే ఆ నవ వధువు ఆత్మకు పాల్పడింది ఈ ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని కొల్లూరు గ్రామంలో నవ వధువు ఆత్మహత్య వల్లేపు లక్ష్మి ,వెంకటేష్ లకు గత నెల 23 నాడు వివాహం జరిగింది పెళ్లి ఇష్టం లేక ఈరోజు 11:30 సమయంలో ఇంట్లోనే ఫ్యాన్ కు వేసుకొని ఆత్మహత్య చేసుకుంది హుటాహుటిన ఇంట్లో వాళ్ళు చూడడంతో వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోని మృతి చెందిందని బాన్సువాడ ఏరియా ఆసుపత్రి డాక్టర్ తెలిపారు తల్లి ఒల్లెపు చంద్రకళ ఫిర్యాదు మేరకు బాన్సువాడ సిఐ అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని పోలీసులు తెలిపారు.

## జిల్లా పంచాయతీ అధికారి పలు గ్రామాల్లో తనిఖీ



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం లోని నాగ్లూర్, చేద్మల్, చేద్మల్ తండా,నేరల్, నేరల్ తండా,మరియూ బీర్మల్ తండా గ్రామ పంచాయతీ లను జిల్లా పంచాయతీ అధికారి,మండల ప్రతేక అధికారి మురళి తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..డ్రింకింగ్ వాటర్,నర్సరీ, అంగన్వాడీ కేంద్రం,కంపోస్ట్ షెడ్,మరియూ శానిటేషన్ పనులను తనిఖీ చేయడం జరిగింది అని వారు పేర్కొన్నారు. పలు సూచనలు ఇవ్వడం జరిగింది అని వారు తెలిపారు . ఈ కార్యక్రమం లో ఎంపి.ఓ లక్ష్మి నారాయణ,మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన నల్గొవ రోజు పరీక్ష

### సందర్శించిన జిల్లా విద్య శాఖ అధికారి రాజు

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

గాంధారి మండల కేంద్రంతో పాటు పోతంగల్ కలాన్ లో ఉన్న సెంటర్ ను విద్య శాఖ అధికారి రాజు సందర్శించడం జరిగింది. అనంతరం పరీక్ష నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.నల్గొవ రోజు పదో తరగతి మతమాటిక్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది అని మండల విద్య శాఖ అధికారి శ్రీహరి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలు ప్రశాంతంగా జరిగినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు విజయవంతంగా ముగిశాయని ఆయన పేర్కొన్నారు.మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని ఆయన తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందిని ఉంచామని తెలిపారు. పరీక్షలు లు విజయవంతం గా ముగిసేందుకు సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది పోలీస్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## మెంచు చక్రయ్య గౌడ్ దశ దిన కర్మకు
## హాజరైన మార్కెట్ చైర్మన్ తీగల రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

ఈరోజు నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన మెంచు చక్రయ్య గారి దశ దిన కార్యక్రమం లో పాల్గొని కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులు అర్పించిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది..

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు...

### ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ దే తీగల గిరిధర్ రెడ్డి

### తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రం పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.. ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని మజీద్ ఏ నూర్ లో ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై మాట్లాడారు ముస్లింలు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రతి మైనారిటీ స్కూళ్లకు రెసిడెన్షియల్ భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని రంగాల్లో ముస్లిం మైనార్టీలకు హస్తం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనార్టీలకు సముచిత స్థానం, గౌరవం కల్పించామన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ముస్లింలు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తున్నారని తెలిపారు.రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం. డిప్యూటీ తాసిల్దార్ కండ్లమయ్య. కాంగ్రెస్ పార్టీ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,కాంగ్రెస్ నాయకులు పెదపోయిన అజయ్ కుమార్. గంగరాజు. రాంబాబు. కొండరాజు. ప్రవీణ్ రెడ్డి. అశోక్ నాగరాజు సిపిఎం మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్. ఉప్పుల శ్రీను. టైగర్ వెంకన్న. నరేష్. మజీద్ ఏ నూర్ అధ్యక్షులు



ఉస్మాన్ మత గురువు మూలాల అబ్దుల్ ఆహాద్ మైనారిటీ నాయకులు అన్వర్ . అమీర్. మీరా సాబ్. భాష. అల్లి సాబ్. ఎండి జాన్. ఎస్కే లాలు. మైనారిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు అఫ్జల్. మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్. కరీం బాబా . జానీ. సిద్ధిక్. ఉమర్. ఫయాజ్. ఎస్ కే నజీర్. ఎస్.కె ఫరూక్. జానీ. మన్సూర్ సయ్యద్. తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్ ను కలసిన నవజీవన్ నగర్ నూతన అధ్యక్షుడు రామ్మోహన్

### భారీ మెజారిటీతో గెలిచిన రామ్మోహన్ ని శాలువతో సత్కరించి అభినందించిన బండి రమేష్..

### రాజకీయాలతీతంగా కాలనీల అభివృద్ధికి కృషి చేయాలి..



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ డివిజన్ పరిధిలో నవజీవన్ నగర్ లో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రామ్మోహన్ ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించారు. అందులో భాగంగా బుధవారం కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ భారీ మెజారిటీతో గెలిచిన రామ్మోహన్ని శాలువతో సత్కరించి అభినందించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాలతీతంగా కాలనీల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు యుగేందర్ రెడ్డి , ఆర్కే రాజు పటేల్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు...

## కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలి..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు వినతి...



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు సమస్యల పరిష్కారానికి సత్వరం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అసెంబ్లీ లోని ఆయన ఛాంబర్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నూతన రోడ్ల నిర్మాణం, మురుగునీటి వ్యవస్థ, తాగునీటి నూతన పైప్ లైన్ ల నిర్మాణం, పార్కులు, స్మశాన వాటికల నిర్మాణం (మిగిలిన పనులకు) సుమారుగా 25–30 కోట్ల రూపాయల నిధులను సత్వరం మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా కూకట్పల్లి మండలం పరిధిలోని హైదర్ నగర్ గ్రామం సర్వే నెంబర్ 145,163 లలో నిర్మాణ అనుమతులను నిలిపివేసి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దశాబ్దాల కాలంగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా గానీ ప్రభుత్వపరమైన అన్ని అనుమతులను జారీ చేశారని, ఇటీవల కాలంలో అకస్మాత్తుగా నిర్మాణ అనుమతులను నిలిపివేశారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులపై, రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులపై నెపం వేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం వివరించారు. అదేవిధంగా జేఎన్టీయూ వెనుక ఉన్న సాయి నగర్ కాలనీ వాసుల ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలని, 2014 కు ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు డబ్బులు చెల్లించేందుకు కాలనీ వాసులు సిద్ధంగా ఉన్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. అన్ని విషయాలను వివరంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి వినతి పత్రాలను సంబంధిత అధికారులకు పంపిస్తానని త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.

## ప్రజలంతా వేసవి కాలంలో వడదెబ్బ నుండి అప్రమత్తంగా ఉండాలి

### మెడికల్ ఆఫీసర్: డా. ప్రవీణ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు,వేడి సంబధిత అనారోగ్యాల గురించి అవగాహన కోసం బుధ వారం ఉదయం ఎంపీడీవో ఆఫీసు నందు తహసీల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, ఝాన్సీ, ఆద్వర్యం లోమండల టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించి అధికారులకి వడ దెబ్బ గురించిన అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ వడదెబ్బ (హీట్ స్ట్రోక్) వల్ల కలిగే అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , అత్యవసరమైతే నే తప్పా ఉదయం 11 నుండి సాయంత్రం 4వరకు బయటకు రాకూడదని ముఖ్యంగా శిశువులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ,బాలింతలు, వృద్ధులు,దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వీరు ప్రతీ 30 నిమిషాల కొకసారి నీరు తీసుకుంటూ ఉండాలని,మజ్జిగ,నిమ్మరసం,కొబ్బరి నీళ్లు,నీరు అధికంగా ఉండే పండ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి,ముఖ్యంగా కూల్ డ్రింక్స్,ఆల్కహాల్,మాంసం కు దూరంగా ఉండాలి, ఉపాధి హామీ పనులలో కూలీలు, వ్యవసాయ కూలీలు,భవన నిర్మాణాలలో పని చేసేవారు, హమాలీ పని చేసే వారు,గొర్రెల,పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేసారు.ఒకవేళ వడదెబ్బ తగిలినట్లయితే ఆ వ్యక్తి కి వెంటనే ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ లో దగ్గర్లోని పిహెచ్ సి కి తరలించాలని లేదంటే ప్రాణాపాయం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.అన్ని విభాగాలలో ని అధికారులు సమన్వయం తో పని చేసి ప్రజలలో అవగాహన కలిగించాలని కోరారు..హెల్త్ సిబ్బంది అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీహెచ్ సి లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, బాటిల్స్,తగిన మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలత వలిఉద్దీన్, సుమలత, పంచాయితీ సెక్రటరీలు,అంగన్వాడి టీచర్లు,ఆశాలు, పాల్గొన్నారు

## పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

టైమ్స్ అఫ్ వార్త – గాంధారి

గాంధారి మండలంలోని ఒక గ్రామంలో మైనర్ అమ్మాయిని ప్రేమిస్తున్నానని చెప్పి, ఆమెతో ఇష్టం లేకుండా బలవంతంగా, శారీరకంగా కలవడమే కాక ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించడంతో బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఈరోజు ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసరావు గారు నేరస్తుడైన కన్నబోయిన వేణు ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపడం అయింది.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
27-03-2025


# మహిళలు సమాజంలో వారికి ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నేటి సమాజంలో మహిళలు వారికి ఉన్న హక్కుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో భేటి బచావో- భేటి పడావో, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి మెంటల్ హెల్త్ అండ్ లీగల్ రైట్స్ అవగాహన కార్యక్రమనికి జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డా, అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు తమకు ఉన్న హక్కుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో స్మార్ట్ ఫోన్ వాడకం పెరగడం వలన మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయని, ఎక్కువ సమయాన్ని వృధా చేస్తూ సమస్య ఎదురైనప్పుడు ఎవరికి చెప్పుకోకుండా మానసిక ఒత్తిడి గురవడం, తొందరపాటు నిర్ణయాలు తీసుకొని చాలా మంది జీవితాలు కోల్పోతున్నారని అన్నారు. స్మార్ట్ ఫోన్ వాడకం తగ్గించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, యోగ, వ్యాయామం వంటివి అలవాటు చేసుకోవాలని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురైనప్పుడు సహాయం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్.14416ను సంప్రదించాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీలు, లోకల్ కంప్లయింట్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

మహిళా ఉద్యోగులు భద్రత కలిగిన వాతావరణంలో పని చేసే విధంగా చట్టాలు తోడ్పడతాయని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల కోసం మానసిక సమస్యలు, న్యాయ హక్కులకు సంబంధించి మెంటల్ హెల్త్ అండ్ లీగల్ రైట్స్ వంటి కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి విషయమని అన్నారు. మానసిక ఒత్తిడి, ఉపశమనాలకు సంబంధించి ఈ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను సద్వినియోగం చేసుకోవాలని, చట్టాలపై పెంపొందించుకున్న అవగాహనను మరింత మందికి తెలియజేయాలని, సురక్షితమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మార్పు ప్రతి ఒక్కరి నుండి మొదలవ్వాలని తెలిపారు. మానసిక వైద్య నిపుణులు డా, సునీల్ మహిళలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి ఒ ఎస్ సి డి. డా, ప్రసాద్, మోటివేషనల్ స్పీకర్ మధుకర్, ఐ సి డి ఎస్ సి డి పి ఓ లు, సూపర్వైజర్లు, వైద్యాధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్ పి లు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం సభ్యులు తెలిపారు. బుధవారం పట్టణంలోని శివాని ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలు ఎదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని, అదేవిధంగా అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు మహిళా కానిస్టేబుల్ జ్యోతి, శ్రీలత, పాఠశాల ఇంచార్జ్ రవీందర్, ఉపాధ్యాయులు కళాభారతి, ప్రియాంక, మల్లేశం, మహేశ్వరి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల విక్రయం, కొనుగోలుపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై ఏర్పాటు చేసిన సమావేశానికి డిసిపి ఎ భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలాలలో, గ్రామాలలో పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనేలా రైతులకు వివరించాలని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలతో పట్టాదారు, కౌలు రైతులు పంట సాగు చేసినట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు నిలిపివేయడం జరుగుతుందని, దళారులపై పిడి యాక్టు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. హెచ్ టి కాటన్ సాగు చేసిన రైతులు గ్లైఫోసేట్ కలుపు మందు పిచికారీ చేయడం ద్వారా భూసారం తగ్గుతుందని, క్యాన్సర్



వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేసి విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించాలని, బస్టాండ్, రైల్వేస్టేషన్, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. దళారులు ఇతర రాష్ట్రాల నుండి నకిలీ విత్తనాలను తీసుకువచ్చి మోసానికి పాల్పడుతున్నారని, రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి పంట సాగు చేసి అధిక లాభాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్లు, ఎడిఎలు, ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా కోల్ వర్కర్ మహాసభలకు తరలిన సింగరేణి ప్రతినిధులు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాంచీ లో మార్చి 28 నుండి మార్చి 30 వరకు జరగనున్న 11వ ఆలిండియా కోల్ వర్కర్ ఫెడరేషన్ (సిఐటియు) మహాసభలకు సింగరేణి నుండి ప్రతినిధులు బుధవారం తరలి వెళ్లారు. ఈ మహాసభలకు కోల్ ఇండియా అనుబంధ సంస్థలలో పనిచేస్తున్న సిఐటియు అనుబంధ సంఘాల ముఖ్య ప్రతినిధులతో పాటు సింగరేణి నుండి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నుండి 30 మంది వరకు ప్రతినిధులు బుధవారం రామగుండం రైల్వే స్టేషన్ నుండి బయలుదేరారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ మహాసభలలో బొగ్గు రంగంలో ప్రభుత్వ విధానాల వలన సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు, బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో పాటు లేబర్ కోడ్ల వలన బొగ్గు గని కార్మికులకు జరిగే నష్టాలు, కోల్ ఇండియా ఒప్పందాలు సింగరేణిలో అమలు చేయకపోవడం వంటి అనేక అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు తరలివెళ్లిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, మందమర్రి బ్రాంచ్ నుండి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట స్వామి, అల్లి రాజేందర్, ముఖ్య నాయకులు కలరు.

# హెచ్ఐవి నివారణకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

## వివేకవర్ధిని కళాశాలలో హెచ్ఐవి అవగాహన సదస్సు




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి ఒక్కరూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల నివారణ కోసం చేపట్టవలసిన చర్యలు, ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం కేంద్ర ప్రభుత్వ యువజన, క్రీడల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం అధికారుల సమావేశం అదేవిధంగా రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల నిర్మూలన కోసం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వాలంటీర్లు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రోగ్రాం అధికారులకు రానున్న 2025-26 కి గాను యాక్షన్ ప్లాన్ ని, రెగ్యులర్ యాక్టివిటీస్, స్పెషల్ క్యాంపు నకు సంబంధించిన వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, నిర్మల్ జిల్లా ప్రోగ్రాం కన్వీనర్ జి అర్చన, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్, కళాశాల ప్రోగ్రాం అధికారి షరీనా, వివిధ కళాశాలల ప్రోగ్రాం అధికారులు మోహన్, కుమార్, మల్లేష్, నర్సింగరావు, పాషా, రవికుమార్, రాజు, ఓం ప్రకాష్, రాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సిహెచ్పి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వేసవికాలం ముదురుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ఓసీపీలో కార్మికులు ఇస్తున్న మాదిరిగా సిహెచ్పి కార్మికులకు సైతం మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. బుధవారం వారు ఏరియాలోని రామకృష్ణాపూర్ సిహెచ్పి ని సందర్శించి, అనంతరం పలు కార్మిక సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో సిహెచ్పి ఎస్ఈ చంద్రమౌళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిహెచ్పి కార్మికులకు దుమ్ము నివారణ చర్యల్లో భాగంగా డస్ట్ మాస్కులు ఇవ్వాలని, డిసెంబర్ నాటికి పెండింగ్లో ఉన్న పదోన్నతులు భర్తీ చేయాలని, ఖాళీలతో సంబంధం లేకుండా శాంప్లింగ్ మజ్దూర్ పదోన్నతులు ఇచ్చేటప్పుడు శాంపిల్ అసిస్టెంట్ క్యాటగిరి 2 ఇచ్చేలా క్యాడర్ స్కీంను సవరించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చే యాజమాన్యం సిహెచ్పి లలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం ఇవ్వడంలో వివక్ష చూపుతుందని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తనవంతు బాధ్యతగా ఓసిపి కార్మికుల సమానంగా సిహెచ్పి కార్మికులకు సైతం మజ్జిగ ప్యాకెట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అవుట్డోర్లో పనిచేసే సివిల్, వర్క్ షాప్, సెక్యూరిటీ కార్మికులకు సైతం మజ్జిగ ప్యాకెట్లు ఇప్పించాలన్నారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అలసత్వం వలన సెప్టెంబర్ లో ఇవ్వగా మిగిలిన పదోన్నతులను మార్చిలో ఇవ్వకుండా ఆలస్యం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్పి యూనియన్ పిట్ కార్యదర్శి ఆయిందాల శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా నిలబడి వారి, కుటుంబాలకు అండగా నిలబడాలనే వృత్తి శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్ తెలిపారు. బుధవారం ఆమె పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలోని సేవా సెంటర్లో టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ కేంద్రాలను సందర్శించారు. అనంతరం కంప్యూటర్ డిసిఎ కోర్స్ శిక్షణ ముగించుకున్న వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు, యువతులకు, యువకులకు ఎన్నో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం ఏరియాలో మహిళలకు, యువతులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్, కంప్యూటర్ కోర్సులు ప్రారంభించు కున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని సింగరేణి సేవా సమితిచే ఎన్నో కోర్సులు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. సేవా సమితి ద్వారా మహిళలు తయారు చేసిన వాటిని విక్రయించడానికి హైదరాబాద్ శిల్పారామంలో, ప్రతి సంవత్సరం జరుగు నాంపల్లి ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్లో స్టాల్స్ నిర్వహిస్తున్నామన్నారు. మహిళలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, మనీ, శిక్షకురాలు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# కేకే ఓసిపి కార్మికుల సమస్యలు పరిష్కరించండి




## గని మేనేజర్ కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో పలు కార్మిక సమస్యలపై గని మేనేజర్ రామరాజు కు వినతిపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, వేసవికాలంలో కార్మికులు అనారోగ్యం పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగులకు రావాల్సిన హెచ్ఆర్ఏ చెల్లించాలని,ఓసిపి మైసమ్మ గుడి దగ్గర వసతులు ఏర్పాటు చేయాలని కోరారు.మహిళా ఉద్యోగులకు క్యాంటీన్ యందు భోజన సదుపాయం కల్పించా లన్నారు.ఉద్యోగు లపై వేధింపు చర్యలు,వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని సూచించారు.యూనియన్ ఓసిపి ఇంచార్జ్ అర్నకొండ ఆంజనేయులు,బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం,మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ గోపతి సత్య నారాయణ, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి రాజేష్ యాదవ్,కమిటీ సభ్యులు కోటయ్య లు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90 శాతం వడ్డీ మాఫీ

## పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆస్తి పన్ను ఒకేసారి చెల్లించే వారికి ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90 శాతం వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగం బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ జిఓ నెంబర్ 154, మార్చి 25, 2025 ప్రకారం మార్చి 31, 2024 వరకు పెండింగ్లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలను 2024-25 ఆర్థిక సంవత్సరపు ఆస్తి పన్నుతో కలిపి ఒకేసారి ఓటీఎస్ పథకం ద్వారా చెల్లించే వారికి బకాయిల వడ్డీ పై 90 శాతం వడ్డీ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు వడ్డీతో కలిపి పూర్తిగా చెల్లించిన వారికి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్నులో సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఓటీఎస్ పథకం కింద ఆస్తి పన్ను బకాయిలను చెల్లించి, 90 శాతం వడ్డీ మాఫీ పొందాలని సూచించారు. ఆస్తి పన్నులు చెల్లింపులు చెయ్యని పక్షాన తెలంగాణ పురపాలక చట్టం - 2019 నందలి సెక్షన్ - 87 ప్రకారం వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని, నీటి కొళాయి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని తెలిపారు.

# నల్లగొండలో కెటిఆర్‌పై 2 కేసులు నమోదు..

**హైదరాబాద్:** నల్లగొండ జిల్లాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ రజిత ఫిర్యాదుతో కెటిఆర్‌పై కేసు నమోదు చేశారు. పదో తరగతి పరీక్ష మాస్ కాపీయింగ్ ఘటనపై పోస్టులు పార్వర్డ్ చేశారని ఫిర్యాదు చేశారు. ఎ1గా మన్నె క్రిశాంక్, ఎ2గా కెటిఆర్, ఎ3గా దిలీప్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. ఉగ్గడి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో మరో కేసు నమోదు చేశారు. ఎ1గా దిలీప్ కుమార్, ఎ2 మన్నే క్రిశాంక్, ఎ3గా కెటిఆర్‌పై కేసు నమోదు చేశారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా పెట్టిన పోస్టులను పార్వర్డ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎక్స్‌లో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదు చేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కల్వరి చర్చిలో మెగా రక్తదాన శిబిరం





## ప్రవీణ్, షారోన్ లను ప్రశంసించిన జిల్లా కలెక్టర్

### ఆసుపత్రి, నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు కృషి

### ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సిస్టర్ షారోన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి కల్వరి చర్చిలో బుధవారం ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. శిబిరంలో అధిక సంఖ్యలో రక్తదాతలు హాజరై, రక్త దానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఆశావహంగా నిలిచేది రక్తదానమని తెలిపారు. ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్లు అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలు మేలు చేస్తూనే, గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈ ఏడాది సైతం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. వేసేవి కాలంలో రక్తం లభించక తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులతో పాటు అనేకమంది ప్రాణాపాయ స్థితిలో ఉంటున్నారని, ఇలాంటి వేళల్లో ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. 2016 నుంచి అనేకసార్లు రక్త దాన శిబిరాలు నిర్వహించిన ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్లు బెల్లంపల్లి ప్రాంతంలో రక్తహీనతతో బాధపడుతున్న తలసేమియా, సికిల్ సెల్ రోగులకు ప్రాణదాతలుగా నిలిచారన్నారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తనిధి కేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, దానికి అందరికి సహకరించాలని కోరారు. అనంతరం ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సిస్టర్ షారోన్ మాట్లాడుతూ, పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా పేదల ఆకలి తీర్చేందుకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని సైతం ప్రారంభిస్తామన్నారు. గత 20 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య శిబిరాలు, నిత్యాన్నదానం, విద్యార్థులకు అవసరమైన వస్తువుల పంపిణీ, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ వచ్చామన్నారు. ఇప్పటివరకు వందలాది యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశామని తెలిపారు. బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 83 యూనిట్ల రక్తాన్ని సేకరించమన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో పి హరికృష్ణ, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మాజీ జెడ్పిటిసి కారుకూరి రాంచందర్, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్, రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్ లు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతూ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజీవ్ యువ వికాసం" స్వయం ఉపాధి పథకాలకు నిజామాబాద్ జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి / యువకులు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే అర్హులని ఈ పథకం ద్వారా గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు ఋణం అందించడం జరుగుతుందన్నారు. వ్యవ సాయేతర పథకాలకు 21-55 ఏళ్ళ వయస్సు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 ఏళ్ళ వయసు ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయము రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలు వారు అర్హులని బ్యాంక్ సమ్మతి తప్పనిసరిగా కావలని అన్నారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను తప్పనిసరిగా జత చేయవలెను. ప్రభుత్వం నిర్ణయించిన ఏదో ఒక అంశాలలో ఎన్నుకొని స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసుకోవలెను. ఓబి ఎంఎంఎస్ లో పూర్తి చేసిన ధరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపిడిఓ లకు మరియు మున్సిపల్ కమీషనర్ల కార్యాలయములో అందజేయాలన్నారు. ఆసక్తి గల షెడ్యూల్డ్ కులాలకు చందిన నిరుద్యోగ యువతి యువకులు ఏప్రిల్ 5వ తేదీలోగా నందు ధరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి

### గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మబిక్షం పెట్టాలని గీతా పనివారాల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో గీత పనివారాల సంఘం ఆధ్వర్యంలో ధర్మబిక్షం 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేసి విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నిలబడి పోరాడిన వీరుడని కొనియాడారు. నల్గొండ జిల్లాలో పార్లమెంట్ సభ్యులుగా శాసన సభ్యులుగా ప్రాదినిత్యం వహించి జిల్లాలోని వివిధ సమస్యలపై పోరాటాలు చేశాడని కాబట్టి సూర్యాపేట జిల్లాకు ధర్మబిక్షం పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బద్దం యాదయ్య, నీళ్ల గాలయ్య,మొగుదాల సత్తయ్య, వీరమల్ల యాదయ్య, పాలకూర్ల సతీష్, నీళ్ల యాదయ్య, రాపర్తి బుచ్చయ్య, సిపిఐ నాయకులు బచ్చన గోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, చిలువేరు అంజయ్య, భీమనపల్లి గాలయ్య,బీసీ సంఘం నాయకులు వీరమల్ల కార్తీక్ గౌడ్, కొప్పు రామకృష్ణ, సంఘం నాయకులు కొండూరు వెంకటేష్, పెద్దగోని విష్ణు, చెదురుపల్లి రాజు, బొమ్మ గాని ఐటి పాముల అంజయ్య, విరమల్ల శ్రీను,దూసరి నారాయణ, సుర్వి లింగస్వామి,అంతటి కృష్ణ,బద్దం బిక్షం,బత్తిని మల్లేష్,బొడిగే యాదయ్య,బొడిగే నర్సింహ,గొల్లురి సత్యనారాయణ,మెగావత్ రవి,నాను తదితరులు పాల్గొన్నారు

## గట్టుప్పల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

ప్రజల మనిషి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మాజీ ఎంపీ స్వర్గీయ బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి కార్యక్రమాన్ని గట్టుపల గౌడ సంఘంలో నిర్వహించడం జరిగింది. గౌడ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దగోని రాఘవేంద్ర ,మాదగాని సత్తయ్య, పెద్దగోని యాదయ్య, పెద్దగోని నరేందర్, ముత్యాలు, మాదగాని రామస్వామి భీమ గాని యాదయ్య , పెద్ద గొని సత్తయ్య ,భీమగాని శివరాం ,మాదగాని వెంకటేష్ కాగిత యాదయ్య భీమగాని అజయ్, పెద్దగోని మనోజ్ మాధగాని యాదయ్య, పెద్దగోని నాగరాజు ,మామిడాల శ్రీను, పెద్దగోని గణేష్, పాలకూరి భాస్కర్ ,మాధగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో భూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు జిల్లా, సబ్-డివిజన్, మండల స్థాయిలలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్ తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు, బెల్లంపల్లి, జైపూర్ ఎసిపిలు, తహశిల్దార్లు, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి కమిటీలో తహశిల్దార్, ఎస్ హెచ్ ఓల పరిధిలో నివాస ప్రాంతాలు, నిర్మాణ అనుమతులు, సరైన అనుమతులు లేని అక్రమ కట్టడాలపై ప్రత్యేక అధికారులైన మండల పంచాయతీ అధికారి, మున్సిపల్ కమీషనర్ల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి రిజిస్టర్ వివరాలు నమోదు చేసి గ్రీవెన్స్ నంబర్ కేటాయించాలని, దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించాలని, కనీసం 15 రోజులు, గరిష్టంగా 21 రోజులలోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టులో పరిష్కారమయ్యే సమస్యలపై సంబంధిత అర్జీదారులకు అవగాహన కల్పించి తగు సూచనలు చేయాలని తెలిపారు. సబ్-డివిజన్ స్థాయిలో రాజస్వ మండల అధికారి, ఎసిపిల పరిధిలో మండల స్థాయి కమిటీ పనితీరును 15 రోజులకు ఒకసారి పరిశీలించి సమస్యల పరిష్కారంలో మండల కమిటీకి తగు సూచనలు చేయాలని, డివిజన్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల స్థాయి కమిటీకి సిఫారసు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయి డిసిపిల పరిధిలో మండల, దరఖాస్తుల ప్రక్రియపై సమీక్షించి దరఖాస్తుల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను కమిటీల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం మండల, సబ్-డివిజన్ కమిటీల వారిగా వచ్చిన దరఖాస్తులు,తీసుకున్న చర్యలపై సమీక్షించారు. 20-30 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయని,వయోవృద్ధుల సంబంధిత దరఖాస్తులు అధికంగా వస్తున్నాయని,ఒంటరి మహిళ, దివ్యాంగుల సంబంధిత దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ,బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి, రెవెన్యూ సంబంధించిన భూసమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,సింగరేణి అధికారులతో మాట్లాడి సమ స్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ. 20 మందికి రూ. 5.25 లక్షల మేరకు లబ్ది ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వైరా, మధిర నియోజకవర్గాలకు చెందిన 20 మందికి చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, నాయకులు అందజేశారు. రూ. 5.25 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూఎంపీ ప్రత్యేక చొరవతో వేగంగా చెక్కులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలోటెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, ఓబీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హారికా నాయుడు, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, కన్నెబోయిన సీతారామయ్య, ఖమ్మం పాటి రమేష్, కృష్ణారెడ్డి, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఉత్తేజ్ నాయక్, తాళ్లూరి రాము, తిరుమలి రెడ్డి, చింతమల్ల గురుమూర్తి, ఎయిర్టెల్ నరసింహారావు, జింగిపల్లి ప్రసాద్, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుడితే ఆదరిద్దాం..

### మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో డిపిఓ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సమాజంలో ఎవరికైనా సరే ఏ కులమైనా మతమైనా ఆడపిల్ల పుడితే ఆదరిద్దామని ప్రతి ఒక్కళ్ళు మన ఇంటి మహాలక్ష్మి గా గౌరవించాలని వారిని చదివించాలని సమాజంలో గుర్తింపు పొందేలా చూడాలని ఖమ్మం జిల్లా డిపిఓ కమల ప్రియ తెలిపారు. బుధవారం మండల పరిధిలో కోడుమూరు అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన మా ఇంటి దీపం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్ల పుడితే కడుపులోనే చంపేస్తున్న పరిస్థితులు మనం ఎన్నో చూశా మన్నారు. ఆడది లేనిది సృష్టి లేదని అలాంటి ఆడపిల్లను మనం భారంగా చూస్తే ఈ భూమి మీద మానవ జీవనం మనుగడలో కలిసిపోతుంది అన్నారు. భూమి మీద మనుషులు ఎవరు ఒకప్పుడు ఈ భూమి మీద మనుషులు ఉండేవారట అనే విధంగా చెప్పుకునేలా ఈ భూమండలం తయారయిద్దని ఆడదాని అంతం చేయాలని చూసిన ప్రతి ఒక్కరికి కూడా పుట్ట గతులు ఉండబోవు అని ఆమె తెలిపారు. సమాజంలో స్త్రీని గౌరవించి దేవత లాగా చూడా లన్నారు. అంగన్వాడి కేంద్ర పరిధిలో 20.03.25 జన్మించిన బాలిక తల్లి దండ్రులు,బంధు వులను డిపిఓ చేతుల మీదుగా సన్మానించి సన్మనపత్రం,మిఠాయిలు అంద జేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఏసీడీపీఓ శివమ్మ, ఎంపీ ఓ పర్వీన్,టి విజయలక్ష్మి ,పల్లె దవాఖాన వైద్యులు వి వెంకటేశ్వర్లు ,హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం పద్మావతి,పంచా యతీ కార్యదర్శి ఆర్ రాజేష్,అంగనవాడి టీచర్ అచ్చుబామ్మ ,ఆశా కార్యకర్తలు రేణుక పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట

నల్గొండ యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన తుంగతుర్తి నియోజకవర్గం నాయకురాలు శ్రీమతి రేఖా బోయలపల్లిని నల్లగొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షులు గాలి నాగరాజు, పాదం అనిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తుల కోటి, చింతపల్లి గోపాల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, మల్లికంటి సిద్ధు, రంజిత్, పృథ్వి, శ్రవణ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ భూముల ఆక్రమణ తీవ్ర సమస్యగా మారింది

- జిల్లా కేంద్రంలో మినీ స్టేడియం, ఇండోర్ స్టేడియం తో పాటు నాగారంలో క్రికెట్ స్టేడియంగా అభివృద్ధి చేయాలి
- గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా ఆస్తిపన్నులో మినహాయింపును కల్పించాలి
- అసెంబ్లీ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలకు సంబంధించిన భూములను కబ్జా చేసే పరిస్థితులు తీవ్రమైన సమస్యగా మారిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా అసెంబ్లీ సమావేశాల్లో గల మెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పద్దులపైన చర్చలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు.. తెలంగాణలో దేవాలయ భూముల ఆక్రమణ అనేది తీవ్రమైన సమస్యగా మారిందని, తెలంగాణ రాకముందు 87235 ఎకరాల దేవాదాయ భూములు ఉండేవన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత 20124 ఎకరాల దేవాదాయ భూములు కబ్జాకు గురి అయితే కేవలం 1146 ఎకరాలకు మాత్రమే కేసులు నమోదు అయ్యాయని అన్నారు. కబ్జాకు గురి అయినా మిగితా భూముల లెక్క ప్రభుత్వం దెగ్గర ఉందా.. ఉంటె దాని పైన ఈ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. వేలాది కోట్ల ఆదాయం దేవాలయాల నుంచి వస్తుంటే వాటి నిర్వహణ అధ్వాన స్థితిలో ఉన్నాయని, కేవలం 190 బడ్జెట్ తో వాటి అభివృద్ధి ఏ విదంగా సాధ్యమో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. దేవాలయాలు అన్ని కూడా పర్యవేక్షణలో ఉంచి వాటి కోసం ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేయాలని, ఎందుకంటే గడిచిన సంవత్సర కాలంలో తెలంగాణలో 100 పైగా హిందూ దేవాలయాలపైనా దాడులు జరిగితే ప్రభుత్వం అస్సలు ఎందుకు స్పందించలేదో స్పష్టం చేయాలన్నారు. గత బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్ లో స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ కి 100 కోట్ల బడ్జెట్ పెంచిన కానీ ఆ నిధులు సరిపోవు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియాను ప్రతిష్ఠాత్మనంగా తీసుకొని దేశం లోని యువతను క్రీడారంగం వైపు ప్రోత్సహిస్తూ ఫిట్ ఇండియాను సాధించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న క్రమంలో మన తెలంగాణ రాష్ట్రము వెనకబడి ఉందన్నారు. హైదరాబాద్ లోని హకింపేట్ లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాన్ని స్వాగటిస్తున్నాం అన్నారు. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఒక మినీ స్టేడియం కూడా నిర్మిస్తే బాగుంటుందన్నారు. హైదరాబాద్ కు చెందిన బ్యాడ్మింటన్ స్టార్ పుల్లెల గోపీచంద్, పి.వి. సింధు, షూటింగ్లో ఈషా సింగ్, క్రికెట్లో మహ్మద్ సిరాజ్ వంటి వారు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధిపై సరైన దృష్టి పెట్టడం లేదని, 2025-26 బడ్జెట్లో క్రీడల అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయించబడినట్లు ప్రకటించబడిందన్నారు. జాతీయ అంతర్జాతీయ అవార్డులతో పాటు అర్జున అవార్డులు, బంగారు పతకాలు అందుకున్న ఎండల సౌందర్య, హుసముద్దీమ్ మహ్మద్, నీఖత్ జారీన్, కె. ఆనంద్ వంటి అనేక క్రీడాకారులు మా ఇందూరు జిల్లాకు చెందిన వారు ఉన్నారని అన్నారు. ఇందూరు నగరంలోని 6 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఉన్నటువంటి పాత కలెక్టరేట్ స్థలము అనుకోని ఉన్న గ్రౌండ్ ను మినీ స్టేడియంగా నిర్మించాలన్నారు. అలాగే పాత ఇరిగేషన్ భవనానికి సంబంధించిన 2 ఎకరాల స్థలంలో ఇన్డోర్ స్టేడియం నిర్మించాలన్నారు. అదే విదంగా 30 సంవత్సరాల క్రితం 15 ఎకరాలలో ఏర్పాటు చేసిన రాజారామ్ స్టేడియ లో ఇప్పుడివరకు ఎటువంటి సౌకర్యాలు లేక నిరాదరణకు గురి అయిందని, రాజారామ్ స్టేడియంను వెంటనే పూర్తి స్థాయి క్రికెట్ స్టేడియంగా అభివృద్ధి చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. దేశానికి, రాష్ట్రానికి గొప్ప పేరు తెచ్చేందుకు ఇందూరు బిడ్డలు సిద్ధంగా ఉన్నారని, కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం సరైన వసతులు లేక ఫుల్ టైం కొచ్చేస్ లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు. గతంలో మంత్రికి పలు మార్లు విన్నవించినట్లుగా ఈ బడ్జెట్ లో అయినా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. అంతేకాకుండా గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా ఆస్తి పన్ను విషయంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో సైతం మినహాయింపును కల్పించాలని ఆయన ప్రతిపాదించారు. దీంతో ఈ సమస్యను అధిగమించవచ్చని ఆయన తెలిపారు.

# టీజీవో సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఇఫ్తార్ విందు





## హాజరైన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముస్లిం ఉద్యోగులు, టీజీవో ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమనిష్టలతో ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని అన్నారు. వారి ప్రార్ధనలు ఫలించి నిజామాబాద్ జిల్లా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గెజిటెడ్ అధికారుల సంఘం ఏ కార్యక్రమం చేపట్టినా ఎంతో ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తుందని, ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తారని అభినందించారు. ముందు ముందు ఇదే తరహా స్ఫూర్తిని కనబరచాలని సూచించారు. టీజీవో సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ మాట్లాడుతూ, అన్ని మతాలకు సమ ప్రాధాన్యతను ఇస్తూ తమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని అన్నారు. కాగా, రంజాన్ మాసం పవిత్రత, ప్రాశస్త్యం గురించి ముస్లిం మత పెద్ద మౌలానా హాఫిజ్ మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్ తెలియజేశారు. ఇఫ్తార్ విందులో టీజీవో ల సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, లేబర్ ఆఫీసర్ యోహన్, డిసిఓ శ్రీనివాస్, దండు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి నుండి నిజామాబాద్ కు బస్సు సౌకర్యం




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి రైల్వే గేటు మరమ్మాత్తుల కారణంగా మూడు రోజుల పాటు రైల్వే గేటు మూసి ఉండటం మూలంగా బస్సు ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా బస్సులను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఎడపల్లి కొత్త బస్టాండ్ నుండి నిజామాబాదుకు బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు బోధన్ డిఎం ఓ ప్రకటనలో తెలిపారు. బస్సు ప్రయాణికులు ఈసౌకర్యాన్ని వినియోగించు కోవాలని కోరారు.

# ఢిల్లీకి బయలుదేరిన మానాల, కేశ వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రేపు ఢిల్లీలో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమావేశానికి పాల్గొనడానికి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూడా చైర్మన్ కేశ వేణు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్తో వన్ టు వన్ కలిసిన మానాల మోహన్ రెడ్డి,కేశ వేణు వీరితోపాటు కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇన్చార్జిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# నిజామాబాదుకు శ్రీనిధి బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్కు శ్రీనిధిలో బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డు లభించింది. స్త్రీ నిధి 12వ సర్వసభ్య సమావేశము హైదరాబాదులో జరిగింది. అందులో నిజామబాద్ జిల్లా 2023 -24 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ ఫర్ఫార్మెన్స్ గా అవార్డు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దివ్య దేవరాజన్ - సెర్ఫ్ సీఈఓ, స్త్రీ నిధి ఎండి విద్యాసాగర్ చేతుల మీదుగా నిజామ బాద్ జిల్లా డిఆర్డిఓ, డిఆర్డిఏ అధికారి సాయ గౌడ్ అవార్డును అందుకున్నా. ఇందుకుగాను సమస్త జిల్లా సిబ్బంది అందరి కృషి వల్ల వరుసగా ప్రతి సంవత్సరము మంచి పెర్ఫార్మన్స్ కనబరుస్తూ అన్ని జిల్లాల కంటే ముందు వరుసలో ఉంటూ ప్రతి సంవత్సరం బెస్ట్ అవార్డు దక్కించుకున్నట్లు డి ఆర్ డి ఏ అధికారి సాయ గౌడ్ అన్నారు.

# కులాంతర వివాహం చేసుకున్న ముగ్గురు జంటలకు ఎమ్మెల్యే కృష్ణా రావు చేయూత



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో కులాంతర వివాహం చేసుకున్న ముగ్గురు జంటలకు ఆర్.మధుకర్(బాలానగర్), ఏ. లోకేష్ (కూకట్ పల్లి), సాయి ప్రదీప్ (ప్రశాంత్ నగర్), ఒక్కొక్కరికి రెండున్నర లక్షల చొప్పున ఫిక్స్ డిపాజిట్ బాండ్లను అందించడం జరిగింది... ఈ కార్యక్రమంలో. ఏ ఎస్ ఓ డబ్ల్యూ పాండు..( మేడ్చల్ ) హెచ్ డబ్ల్యూ ఓ వి. కొండల రావు, వి. నరసింహ, పండు తదితరులు పాల్గొన్నారు.

# కమిటీలో చేరేందుకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సి, ఎస్టి, పిసిఆర్, పిఓఎ యాక్ట్-1989 నందు కేటగిరి-ఎఫ్ ఐదుగురు అనధికార సభ్యులు షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు సభ్యత్వం కొరకు, కేటగిరి-జి నందు ముగ్గురు నాన్ అఫిషియల్ సభ్యులు స్వచ్ఛంద సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సి, ఎస్టిలు కాకుండా ఉన్న జిల్లాకు చెందిన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు తాము చేసిన సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్లు, ఫొటోలు, స్వచ్ఛంద సేవా సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి పారితోషికం, టిఎ, డిఎలు ఉండవని తెలిపారు.

# రైతుల పంట పొలాలు ఎండుతున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## సుర్కంటి శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందోళ్ల గూడెం

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



చౌటుప్పల్ మండలంలో రైతులు వేసిన వరి పంటలు నీళ్లు లేక ఎండిపోతున్న ఈ నాయకులు గానీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. రైతులు డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకుల ద్వారా నీళ్లు పోసి తమ చేనును తడుపు తున్నారు. రైతులు నీళ్ల లేక ఇబ్బంది పడు తున్నారు చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సుర్కంటి శ్రీధర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఈ ఢిల్లీ టూర్లు బంద్ చేసి పరిపాలన మీద దృష్టి పెట్టాలన్నారు.

# విజయవంతమైన ఫిజియోథెరపీ వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల వివిధ రకముల శారీరక వై , పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు లచ్చగూడెం హై స్కూల్ ఆవరణలో ఉన్న దివ్యాంగ బాల బాలికల భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. దీనికి గాను చింతకాని మండల పరిధిలోని వివిధ గ్రామముల నుండి వివిధ రకములైన శారీరక వైకల్యములు, పాక్షిక పక్షవాతం, నడవడంలోనూ నిలబడడంలోనూ, కూర్చోవడం లోను, ఇటువంటి వివిధ రకములైన సమస్యలతో బాధపడుతున్నబాలబాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జి వసంత, చింతకాని మండల,భవితా కేంద్రం లచ్చగూడెం నిర్వాహకులు క వి కొండల శ్రీనివాసకృష్ణారావు ఐఆర్పి, భూక్యాదస్లి ఐఆర్పి , భవిత కేంద్రం కేర్ గివింగ్ వాలంటీర్ లలిత కుమారి పాల్గొన్నారు.

# 'మానవతా సదన్' చిన్నారులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



డిచ్పల్లిలోని మానవతా సదన్ చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు.డిచ్పల్లి టోల్ వే (అథాంగ్) ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా సుమారు 45 లక్షల రూపాయలను వెచ్చిస్తూ మానవతా సదన్లో నూతనంగా వివిధ సదుపాయాలను సమ కూర్చారు. స్టడీ రూమ్,రెండు టాయిలెట్లు, ఫ్రిడ్జ్, భారీ స్క్రీన్ తో కూడిన టెలివిజన్,సదన్ ఆవరణలో ఆర్.సి.సి సిట్టింగ్ బెంచీలు,వంట పాత్రలు,ఇతర సామాగ్రిని సదన్ కు వితరణ చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం మానవతా సదన్ ను సందర్శించి నూతన నిర్మాణాలు,వస్తువులకు లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు.సదన్ లోని కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ, ప్లే గ్రౌండ్, లైబ్రరీ తదితర వాటిని కలెక్టర్ సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు.సదన్ కు చెందిన బాలికలు ఎంతో అందంగా కుండలపై, సీసాలపై రూపొందించిన కళాకృతులను,ఆకట్టుకునే రీతిలో చిత్రించిన పెయింటింగ్ లను పరిశీలించి అభినందించారు.సదన్ నిర్వహణ తీరుతెన్నుల గురించి ఎంతో ఆసక్తితో వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మానవతా సదన్ లైజనింగ్ ఇంచార్జ్ సుధాకర్, కేర్ టేకర్ రమేష్, టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్, రిషా, రోడ్ సేఫ్టీ విభాగం అధికారి హర్ష, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
27-03-2025


## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థులు అలవరచుకోవాలి

**మాజీ పిడిఎస్‌యూ నాయకులు, న్యాయవాది గొంట్యాల రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కామ్రేడ్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని మాజీ పి డి ఎస్ యూ నాయకులు న్యాయవాది గొంట్యాల రమేష్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఎస్సి హాస్టల్ లో సదస్సు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయస్సు నుంచే ప్రగతీ శీల భావాలు ఏర్పరుచుకున్నారని, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి విదేశీయుల దోపిడికి వ్యతిరేకంగా పోరాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, నేడు విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని, పాఠ్యాంశాలను మారుస్తూ విద్యార్థుల మెదడును కలుషితం చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యవ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్నారపు రాజేశ్వర్, నగర నాయకులు సాయికిరణ్, విజయ్, భారత్, నమదేవ్, వంశి, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# టెక్ ఫెస్టివల్స్ తో పై చదువులకు సులువైన మార్గాలు

**ప్రముఖ యూనివర్సిటీలలో వీటికే ప్రాధాన్యత**

**కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులు ఉత్తమ సైంటిస్టులుగా ఎదగాలి**

**కే ఓ ఎస్ టెక్ట్రానికా ఫెస్టివల్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

పాఠశాల స్థాయి నుంచే టెక్నాలజీ పరంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఇలాంటి టెక్ ఫెస్టివల్స్ నిర్వహించడంతో అవి పై చదువులకు సులువైన మార్గాలు అవుతాయని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ లో గల కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ యమునా క్యాంపస్ లో నిర్వహించిన కే ఓ ఎస్ టెక్ట్రానికా ఫెస్టివల్స్ కు జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఈ టెక్ ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ముఖ్యంగా "ఔట్ ఆఫ్‌దిబాక్స్ థింకింగ్"తరగతి గది నుంచే ప్రారంభ మవుతుందన్నారు. అయితే పెద్ద పెద్ద ప్రముఖ యూని వర్సిటీలలో టెక్నాలజీ పరమైన విద్యకే ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా చదువులతో పోటీ పడడంతో పాటు ఇలాంటి వాటి పై నైపుణ్యతలు పెంచుకోవడం చాలా అవసరం అన్నారు. ఈ విషయంలో కె ఓ ఎస్ యాజమాన్యం చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తరచూ టెక్ ప్రదర్శనలు నిర్వ హించడంతో వారిలో ఉన్న నైపుణ్యత మెరుగ వుతుందన్నారు. ముఖ్యంగా తరగతి గదిలో బోధించే పాఠాలకు ప్రయోగాలకు చాలా దూరం ఉంటుందని ఆ దూరాన్ని సమ న్వయం చేసేందుకు టెక్ ఫెస్టివల్స్ ద్వారా కవర్ చేయవచ్చని సూచించారు. ఇలాంటి ప్రదర్శన ద్వారా పిల్లలలో నిమ్మిడీకృతమైన నైపుణ్యతలు వెలికి తీసేందుకు ఎంతో దోహద పడతాయన్నారు. టెక్ ప్రదర్శనల ద్వారా సృజనాత్మకతను అభివృద్ధి చేసి ఆలోచింపజేసి సమస్యను పరిష్కరించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న యాజమాన్యం అభినంద నీయులన్నారు. వచ్చే దశాబ్దికి రోబోటిక్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది.. చైర్మన్ రజనీకాంత్ అంతకు ముందు కార్యక్రమానికి సభా ధ్యక్షత వహించిన కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ సి. హెచ్. రజనీకాంత్ మాట్లాడుతూ వచ్చే దశాబ్దికి రోబోటిక్ ప్రముఖ పాత్ర కానుందని ఆయన ముందస్తుగా విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే దిశగా కేఓఎస్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ గురించి ప్రస్తావించి మాట్లాడుతూ కష్టం వెనుక తగిన ఫలితం దక్కుతుంది అనేందుకు డిఇఓ అశోక్ ఒక ఉదాహరణ అని గుర్తు చేశారు. ఆయన నరనరాలలో విద్య విద్యకే ప్రాధాన్యత, విద్య అంటేనే ప్రాణం అనే అంకిత భావం కలిగి ఉన్న అశోక్ గతంలో కాకతీయ జూనియర్ కాలేజీలో గణిత శాస్త్ర విభాగ అధిపతిగా పని చేసిన అనుభవాన్ని గుర్తు చేశారు. ఎంతోమంది విద్యార్థులకు మార్గ దర్శకులుగా ఉన్న అశోక్ ప్రస్తుతం కె ఓ ఎస్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న కూతురు తేజ కి ఇంటర్మీడియట్లో గురువు అని గుర్తు చేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకున్న వారు ప్రయోజకులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. అనంతరం కే ఓ ఎస్ డైరెక్టర్ తేజ మాట్లాడుతూ అశోక్ సార్ మార్గదర్శకంతో చిన్ననాటి నుంచి ఆయన వద్ద ఓనమాలు నేర్చుకొని ఇంతటి నేర్పరితనాన్ని పొందుకున్నానని గర్వంగా చెప్పారు. అశోక్ సార్ ను ఆదర్శవంతంగా తీసుకుని ఆయన అందించిన ప్రోత్సాహం ద్వారా ఈరోజు ఒక విద్యాసంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుంచి ఆయన శిష్యరికంలో విద్యనుభ్యసించి ఈరోజు ఉపాధ్యాయులను, సిబ్బందిని, విద్యార్థులను సమ న్వయం చేసుకొని విద్యారంగంలో నిలదొక్కు కుంటున్నానంటే దాని వెనుక అశోక్ సార్ ప్రోత్సాహం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ ను డైరెక్టర్లు తేజ, రాజా చేతుల మీదుగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో టెక్ట్రానిక ఫెస్టివల్స్ కు సహకారం అందించిన నిర్వహణ బృందం సదానంద్, మహేందర్, శ్రీలత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కూతురి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తండ్రి

**తండ్రి పై పోక్సో కేసు నమోదు.. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సభ్యసమాజం తలదించుకునేలా కూతురి పట్ల ఓ తండ్రి కూతురి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా అడ్డుకోబోయిన భార్య పై దాడి చేసిన అత్యంత జుగుప్సాకరమైన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ ఎస్ రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో యాపల్ ఏరియాకు చెందిన ఆటో డ్రైవర్, పశువుల కాపరి అయిన ఆకుదారి సతీష్ మంగళవారం 8వ తరగతి చదువుతున్న 15 యేండ్ల తన కుమార్తె పైన అస్తవ్యంగా ప్రవర్తించాడు అంతేకాకుండా అడ్డుకోబడిన భార్యను చేతులతో, కర్రతో దాడి చేశాడని బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మహిళా పోలీస్ అధికారినిచే బాధితురాలు నుండి వాంగ్మూలం తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం నిందితున్ని అదుపులో తీసుకొని విచారించగా, విచారణలో నిందితుడు, అతని భార్యకు మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని, నిందితుని పెద్ద కూతురు అయిన బాధితురాలు తనకు పుట్టలేదనే అనుమానంతో ఆమెపై ఎప్పుడు కోపంగా ఉండేవాడు. బుధవారం ఇంట్లో పోచమ్మ దేవతకు చేసుకుందామని బాధితురాలని మంగళవారం వసతి గృహం నుండి తీసుకువచ్చిన తండ్రి, ఆ తర్వాత బయటకు వెళ్లి మద్యం తాగి వచ్చి, కోపంతో కూతురు బట్టలు చింపి, ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. అడ్డుకోబోయిన భార్యని కర్రతో దాడి చేశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి, ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుని జ్యుడీషియల్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. అనంతరం బాధితురాలను కౌన్సిలింగ్ నిమిత్తం భరోసా కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత చిత్రపటానికి క్షీరాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా చిత్రపటానికి జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం లో క్షీరాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో పేద వైశ్యులను భాగస్వామ్యం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చేర్చించి ఈడబ్ల్యూఎస్ ద్వారా పథకంలో దరఖాస్తు చేసేందుకు కృషిచేసిన సుజాత చిత్రపటానికి బుధవారం నాగరాజు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా అధ్యక్షతన వైశ్య సోదరులు క్షీరాభిషేకం నిర్వహించి ఆర్యవైశ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు . కార్యక్రమంలో ,ప్రధాన కార్యదర్శి తెరల శ్రీనివాస్ లెన్స్కర్ కాపర్తి నాగరాజు,దొంతుల అన్నయ్య, ఎర్రం ప్రవీణ్,టెంపుల్ చైర్మన్ రేగూరి ప్రవీణ్,అంగడి సత్యనారాయణ,సతీష్, శ్రీనివాస్, స్వామి ,శ్రీధర్,కనుకయ్య,లింగ వేణుగోపాల్, గోలి రాజయ్య,శంకర్ లింగం, తదితరులు పాల్గొన్నారు..

## గాంధారిలో పేకాట స్థావరం పై దాడి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి




గాంధారి మండల కేంద్రంలోని బాలరాజు గుడి ముందు ఉన్న వెంచర్ నందు ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్న గాంధారి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద సోదా చేయగా, 7910/- డబ్బులు , రెండు సెల్ ఫోన్లు 52 పీక ముక్కలు స్వాధీనపరుచుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు .

## ఎమ్మెల్యే ధన్పాల్ ప్రతిపాదనతో ప్రభుత్వ ఉత్తర్వు విడుదల

**90% వడ్డీ మాఫీ పై బల్దియా ప్రకటన**

**ఎమ్మెల్యేను అభినందించి హర్షం వ్యక్తం చేసిన అర్బన్ ప్రజలు**





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Municipal Administration & Urban Development Department – Property Tax – One Time Settlement (OTS) to clear off arrears in Property Tax – Waiver of 90% arrear interest on Property Tax till the Financial Year 2024-25 in all Urban Local Bodies in the State – Orders – Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (MA) DEPARTMENT

G.O.Rt.No.154. Dated: 25.03.2025
Read:-
G.O.Rt.No.109, MA & UD (MA) Department, Dated 07.03.2025
<O><O>

ORDER:-

In the G.O read above, the Government have issued orders for waiver of 90% accumulated arrear interest on Property Tax, provided the Tax Payer clears the principle amount of Property Tax dues till the Financial Year 2024-25 together with 10% of interest on accumulated arrears at one go in respect of all Properties under "One Time Settlement (OTS)" Scheme in Greater Hyderabad Municipal Corporation (GHMC). It was also ordered therein that in respect of the tax payers, who paid their entire property tax dues including interest / penalties upto March, 2025 during the current Financial Year prior to coming into force of this scheme, 90% of such interest/penalties on arrears shall be adjusted against the future payments.

2. However, the Government have received several requests for extension of the OTS scheme to other Urban Local Bodies (ULBs) in the State on par with Greater Hyderabad Municipal Corporation (GHMC).

3. Government have reviewed the matter further and decided to extend the OTS facility in all Urban Local Bodies (ULBs) in the State. Accordingly, hereby order for extension of "One Time Settlement (OTS)" Scheme to all ULBs in the State for the Financial Year 2024-25, on par with GHMC. The tax payers, who paid their entire property tax dues including interest / penalties up to March, 2025 during the current Financial Year prior to coming into force of this scheme, 90% of such interest/penalties on arrears shall be adjusted against the future payments.

4. The Commissioner & Director of Municipal Administration, Telangana shall take necessary further action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

M. DANA KISHORE
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner& Director of Municipal Administration, Telangana, Hyderabad.
Copy to:-
The Special Secretary to Hon'ble Chief Minister
The OSD to Principal Secretary to Government, MA & UD Department.
All Sections of MA & UD Department.
SF/SC.

//FORWARDED BY ORDER//
SECTION OFFICER

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా

అసెంబ్లీ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త ప్రతిపాదించిన మున్సిపల్ కార్పొరేషన్ మినహాయింపు కల్పించాలని కోరడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసింది. ఆస్థిపన్ను వడ్డీ పై రాయితీ 90% కల్పించాలని చేసిన సూచనకు మరుసటి రోజే స్పందించి జీవో విడుదల చేసింది. దీంతో ఎట్టకేలకు ఆస్తి పన్నుపై వెసులుబాటు లభించింది. 90% వడ్డీ మాఫీ పై రాయితీ ఇస్తామంటూ బల్దియా ప్రకటన విడుదల చేసింది. ప్రజా సమస్యల పై 24 తారీఖున అసెంబ్లీ సమావేశాలలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడిన ఆస్థి పన్ను బకాయిల పై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వన్ టైం సెటిల్మెంట్ ద్వారా ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ కల్పిస్తూ, ఇచ్చిన వెసులుబాటు తెలంగాణలో ఉన్న 13 మునిసిపల్ కార్పొరేషన్లకు కూడా ఇలాంటి వెసులుబాటు కల్పించాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దీని ధ్వరా మున్సిపాల్ కార్పొరేషన్లు ఆదాయాన్ని పెంచుకోవచ్చు అని సూచించిన డిమాండ్ కు రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ మునిసిపల్ కార్పొరేషన్లకు వన్ టైం సెటిల్మెంట్ కింద ఆస్థి పన్ను బకాయిల పై 90% వడ్డీ మీద రాయితీ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని 25 తారీఖున రాత్రి ఒక జీఓ విడుదల చేసింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ దిలీప్ కుమార్ రాష్ట్ర ఉత్తర్వుల మేరకు 31 తారీకు లోపు చెల్లించే వారికీ ఆస్థి పన్ను వడ్డీ పై 90% వడ్డీ రాయితీ ఉంటుందని ప్రకటన విడుదల చేసారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లో ప్రజలందరు ఎదురుకుంటున్న సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కారం అయ్యేల గళం వినిపించిన ఎమ్మెల్యే పట్ల నిజామాబాద్ నగర ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

## నేను మున్నూరు కాపు బిడ్డనే... తెల్ల హరికృష్ణ పటేల్

**చలో శ్రీ బాలాంజనేయ స్వామి టెంపుల్ బాగ్ అమీర్ వివేకానంద నగర్ కాలనీ...**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి బాగ్ అమీర్ వివేకానంద నగర్ కాలనీ 122 డివిజన్ లో ఉన్న శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించుకొని తీర్థప్రసాదాలు తీసుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకొన అనంతరం మున్నూరు కాపు రాష్ట్ర మహిళా నాయకురాలు శీలం మమత బాలకృష్ణ, దానబోయిన మాధవి నర్సింగ్ వారి ఆధ్వర్యంలో శీలం మమత వారి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం వేములవాడ మున్నూరు కాపు నిత్యానదానం సత్రం ఉపాధ్యక్షులు చింతపంటి భూమయ్య పటేల్, మూసాపేట్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు పటేల్ వారి సూచనల మేరకు తెల్ల హరికృష్ణ పటేల్, పరికి నిరంజన్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదవ సమావేశానికి వచ్చిన మహిళా నాయకురాళ్ళకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మే నెలలో పెరేడ్ గ్రౌండ్ మైదానంలో జరగబోయే సింహ గర్జన కార్యక్రమానికి మహిళా నాయకురాలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా మీరు కార్యాచరణలను రూపొందించుకోవాలని మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము మీకు చేయడానికి సిద్ధమని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ 122 డివిజన్ లో ఉన్న మన మున్నూరు కాపు ముఖ్య మహిళా నాయకురాళ్లు, నాయకులు అందరూ సమావేశానికి అధిక సంఖ్యలోపాల్గొని సమావేశాన్ని జయప్రదం చేశారు...

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు : పి.ఏ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ

**ఇఫ్తార్ విందు లో పాల్గొన్న.పి.ఏ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో షేక్ బీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా శేరిలింగంపల్లి శాసనసభ్యులు,పి.ఏ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ,డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.ఏ.సి.చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక,అందరూ కలసి ఆనందముగా పండుగలు జరుపుకోవాలి. ఈ కార్యక్రమలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
27-03-2025



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోంది
- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాల్సిన అవసరం ఉంది
- భావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన భవిష్యత్తును అందించడం సామాజిక బాధ్యత
- ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి
- వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

వర్ధన్నపేట,26మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. బుధ వారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో చైతన్య కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందన్నారు. చైతన్య కళా సంస్థ వారు పర్యావరణ పరిరక్షణపై ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని ప్రేమించడం, కలిసి జీవించటం జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన భవిష్యత్తును అందించడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా, ప్రకృతిలోని అన్ని ప్రాణులను రక్షించుకోవటం మనందరి బాధ్యత అని, ప్రకృతి పరిరక్షణకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక



దృష్టి సారించి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్, మున్సిపాలిటీ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎస్సై భూక్యా చందర్, గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, మల్లికార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిలువేరు కుమారస్వామి, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్, అల్ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపల్ సింహాద్రి, చైతన్య కళా సంస్థ సభ్యులు వల్లందాస్ లక్ష్మణ్, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, ప్రభాకర్, ప్రవీణ్, విక్రమ్, కుమారస్వామి, రాజు, కుమార్, శివ, కనకయ్య, రమేష్, చిట్టి, చందు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

వర్ధన్నపేట,26మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



ప్రజలు వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు సూచించారు. బుధవారం వర్ధన్నపేట 1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని ఆదేశించారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్య ంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారని, సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేశారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు కొరకు ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని, గడువు దాటి పోయిన మందులు ఏమైనా ఉంటే వెంటనే వాటిని డిస్పోజ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, స్వర్ణకుమారి ఆరోగ్య పర్య వేక్షకురాలు, మంజుల ఆరోగ్య కార్యకర్త, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు

**వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మంథని ఆసుపత్రి వైద్య బృందం**



వర్ధన్నపేట,26మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతా వరణం కల్పిస్తున్నారని మంథని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. బుధవారం కాయకల్ప కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పెద్దపల్లి జిల్లా మంథని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ వారి బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను, ఆపరేషన్ థియేటర్, క్యాజువాలిటీ, ఓపి, ల్యాబ్, ఫార్మసి, ఆసుపత్రి ఆవరణతో పాటు అన్ని వార్డులను పరిశీలించారు. పరిశుభ్రత, రోగుల కొరకు తీసుకునే జాగ్రత్త చర్యలు, కల్పించే సౌకర్యాలు తెలుసుకొని సంతోషం వ్యక్తపరిచారు. ప్రత్యేకంగా ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ఆసుపత్రి లోని వార్డులలో పరిశుభ్రత పట్ల శానిటేషన్ సిబ్బంది, నర్సులను అభినందించారు. కాయకల్ప కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పరిశుభ్రత, రోగుల పట్ల తీసుకునే శ్రద్ధ, వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచే ఆ ఆసుపత్రి సిబ్బందికి, వైద్యులకు ప్రోత్సాహకరంగా మొదటి బహుమతి రూ.25 లక్షలు, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇచ్చే కార్యక్రమంగా చెప్పారు. బుధవారం సందర్శనార్థం విచ్చేసిన మంథని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ బృందం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ భరత్, సిస్టర్ ఫ్లోరెన్స్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతన్నే దేశానికి వెన్నుముక

- రాష్టంలో రైతును రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- వరి ధాన్యం సన్నాలకు 500 బోనస్
- రైతుభరోసా సంవత్సరానికి ఎకరానికి 12,000
- రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సేంద్రియ పద్ధతులను వాడాలి
- కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం రైతన్నల నేస్తం
- వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వరంగల్,26మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

అన్నం పెట్టే రైతన్నే దేశానికి వెన్నుముక అని, రాష్ట్రంలో రైతును రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. బుధవారం రంగశాయిపేటలో వ్యవసాయ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాలతో రైతు మేళాకు హాజరై మాట్లాడారు. రైతులు వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సేంద్రియ పద్ధతులను వాడుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడిపరిశ్రమ, పశు సంరక్షణ పండ్ల తోటల పెంపకం, ఉద్యానవన సాగు తోటల పెంపకం, ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వచ్చే విధంగా లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. వివిధ శాఖల అధికారుల సలహాలు సూచనలు, ఇక్కడ ఉన్న రైతులు పాటించి సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారని



అన్నారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా వరంగల్ జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళా నిర్వహించడం సంతోషంగా ఉందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సుమారు 50 సంఘాలు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తదనంతరం చిరు ధాన్యాల స్టాల్స్ సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ, వివిధ శాఖల అధికారులు, వర్ధన్నపేట వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**

వర్ధన్నపేట,26మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణాను నిలిపి వేయడంతో ఉపాధి కోల్పోయిన కుటుం బాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో యువతకు,చాలా కుటుంబాలకు ఉపాధిగా ఉన్న ఇసుక రవాణా ప్రభుత్వం నిలిపివేయడం వల్ల చాలా కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని వారికి ప్రభుత్వం తగిన విధంగా సహాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో ట్రాక్టర్ డ్రైవర్లుగా పనిచేస్తూ ఇసుక ట్రాక్టర్లను నడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తూ ఉండడం వల్ల ఇదే ప్రధాన ఉపాధిగా భావించి చాలామంది ఆ తరువాత ట్రాక్టర్లను ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసి తమ ఉపాధిని కొనసాగిస్తూ ఉండేవారు, ఇప్పుడు ఇసుక రవాణా ఆపివేయడం వల్ల వారు ఉపాధి కోల్పోయి వారితో పాటు వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడడం ఫైనాన్స్ లు కట్టలేక వారాంతపు చిట్టీలు కట్టలేక గిరి గిరి వాళ్ళ దగ్గర తీసుకున్న డబ్బులు ఇవ్వలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఆ కుటుంబాలకు ఏర్పడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఒక వ్యక్తి ఆర్థిక పరిస్థితులు బాగోలేక కుటుంబాన్ని నడపలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కోల్పోయిన ట్రాక్టర్ డ్రైవర్లకు ఉపాధి కల్పించే విధంగా ఆలోచన చేయాలని రాజీవ్ యువశక్తి పథకం కింద వీరందరికీ రుణాలు మంజూరు చేసి వారి పరిస్థితికి తగ్గట్టు వ్యాపారం లేదా వేరే పని చేసుకునేటట్టు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. ఇదే విషయాన్ని ఆ గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు పట్టించుకొని స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతి నిధులపై మంత్రులపై ఒత్తిడి తీసుకువచ్చి డ్రైవర్లకు ఓనర్లకు న్యాయం జరిగే విధంగా పని చేయాలని వారిని డిమాండ్ చేశారు. లేదంటే వారి తరపున భారతీయ జనతా పార్టీ ముందుండి ప్రభుత్వంపై పోరాడి వారికి కావలసిన ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ఎల్లవేళలా పని చేసి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఇప్పటికే ఎన్నోసార్లు ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లు జిల్లాకు చెందిన మంత్రులను ఎమ్మెల్యేలను కలిసి వారి బాధలను చెప్పుకున్న వారి పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వాన్ని ఆ విధంగా ఒప్పించే ప్రయత్నం చేయడం లేదని డ్రైవర్లు, ఉపాధి కోల్పోయిన కార్మికులు నిరాశలో ఉన్నారని వారికి సరియైన హామీ ప్రభుత్వం నుంచి రాకుంటే భారతీయ జనతా పార్టీ వారికి అండగా ఉంటుందని మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# దశదిన కర్మలో పాల్గొన్న ఈగ మల్లేశం



జనగామ,26మార్చి, టైమ్స్ ఆఫ్ వార్త:

దశదిన కర్మ కార్యక్రమంలో కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పాల్గొన్నారు. ఐనవోలు మండలంలోని పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు ఇటీవలే మరణించగా బుధవారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, సిలువేరు కుమారస్వామి, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, కరిమిల్ల వెంకటేశ్వర రావు, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, రవి, సుధాకర్ రావు, ప్రభాకర్, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చొరవతో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్




ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ బోనకల్లు మండలం గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు భాగం శ్రీలక్ష్మికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మినేని కృష్ణ మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో చెక్కులు మంజూరు మంజూరు అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ భాయ్, ఓబీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హారికా నాయుడు, భాగం నాగేశ్వరరావు వట్టికొమ్మ శ్రీనివాస్ రెడ్డి, మందడపు నాగేశ్వరరావు చల్లా రామకృష్ణారెడ్డి,మొగిలిచర్ల సైదులు, ఎయిర్టెల్ నరసింహారావు ఖమ్మంపాటి రమేష్, సిహెచ్ విప్లవ కుమార్ పటేల్, జంగిపల్లి ప్రసాద్, కానుగుల రాధాకృష్ణ, దుర్గ, రామకృష్ణ తిరుమలరెడ్డి, రామకృష్ణ రెడ్డి, చింతమళ్ళ గురుమూర్తి, ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి

**గర్ల్ ఫ్రైడ్ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఖమ్మం జిల్లాలో ఆడపిలల్ల పుట్టిన ఇంటికి జిల్లా అధికారులు వెళ్లి వారింట్లో మిఠాయి బాక్సు ఇచ్చి శుభాకాంక్షలు చెప్పాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇటీవలే తెలపాగ.బుధవారం తాజాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతిబాయి భాయ్ మన పాప మన ఇంటికి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొట్టమొదట ఆడపిల్లకు జన్మనిచ్చిన బ్రాహ్మణపల్లి గ్రామంలో దంపతులను మండల ఎంపీడీవో రురావత్ రమాదేవితో కలిసి వారికి కలెక్టర్ స్వీట్ బాక్స్లు పంచారు, అటు అమ్మాయి ఇటు అబ్బాయి తల్లిదండ్రులను కూడా శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి, ఎంపీడీవో మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి లక్ష్మి అని అమ్మాయి పుట్టడం శుభ సూచకమని ప్రజల్లో ప్రచారం చేసేందుకు కలెక్టర్ ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఆడపిల్లకు జన్మినిచ్చిన ఆ తల్లిదండ్రులకు గర్వకారణంగా భావించేలా కలెక్టరు స్వీట్ బాక్సును మండల అధికారులతో వారి ఇళ్లకు పంపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు.ఆడపిల్ల పుడితే సమాజంలో ఉన్న పక్షపాతం పోగొట్టే సంస్కృతిని పెంపొందించడంతో పాటు ఆడపిల్లల ప్రాముఖ్యతను ప్రోత్సహించడంతో, సామాజిక దృక్పథాన్ని మార్చడానికి ఈ కొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు.

# దక్షిణ కొరియాలో కార్చిచ్చు.. 24 మంది మృతి

దక్షిణ కొరియాలో కార్చిచ్చు వ్యాపించి ఇప్పటివరకు దాదాపు 24 మంది మృతి చెందారు.మరో 24 మంది గాయపడ్డారు. శతాబ్దాల నాటి బౌద్ధ దేవాలయం కూడా ధ్వంసమైంది. మంటలను ఆర్పడానికి వెళ్లిన హెలికాప్టర్ కూలిపోగా, అందులోని పైలట్ మృతి చెందారు. ఉయిసాంగ్ కౌంటీలో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. దీంతో 1300 సంవత్సరాల నాటి పురాతన గౌన్సా దేవాలయం కాలిపోయింది. అయితే ఆలయం లోని కళాఖండాలతోపాటు అనేక విగ్రహాలను ముందే ఇతర దేవాలయాలకు తరలించినట్టు స్థానిక అధికారులు తెలిపారు. కార్చిచ్చును ఆర్పేందుకు 10 వేల మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది, పౌర సేవకులు శ్రమిస్తున్నారు. కార్చిచ్చువల్ల బుధవారం నాటికి 43 వేల ఎకరాలు కాలి బూడిదయ్యాయని అధికారులు వెల్లడించారు. ఇది అత్యంత ఘోరమైన ఆపదని, అపార నష్టం సంభవించిందని దక్షిణ కొరియా ప్రధాన మంత్రి, తాత్కాలిక అధ్యక్షుడు హన్ డక్ పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (27-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/27/2025 6:26 AM Page 10

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
27-03-2025



# రాయల్స్‌పై నైట్‌రైడర్స్ గెలుపు

**డికాక్ ధనాధన్**

**రాజస్థాన్ 151/9, కోల్‌కత 153/2**



గువహటి : క్వింటన్ డికాక్ (97 నాటౌట్, 61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) దుమ్మురేపాడు. అజేయ అర్థ సెంచరీతో కదం తొక్కిన డికాక్ కోల్‌కత నైట్‌రైడర్స్‌కు మెరుపు విజయాన్ని కట్టబెట్టాడు. అజింక్య రహానె (18, 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), రఘువంశీ (22 నాటౌట్, 17 బంతుల్లో 2 ఫోర్లు) సైతం రాణించటంతో 152 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కత నైట్‌రైడర్స్ 17.3 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ మోయిన్ అలీ (5) నిరాశపరిచినా ఓ ఎండ్‌లో దూకుడుగా ఆడిన డికాక్ ఐదు ఫోర్లు, మూడు సిక్సర్లతో 36 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. ముందుండి కోల్‌కత నైట్‌రైడర్స్‌ను లక్ష్యం దిశగా నడిపించాడు. కోల్‌కత నైట్‌రైడర్స్‌కు ఇది తొలి విజయం కాగా.. రాజస్థాన్ రాయల్స్‌కు రెండో పరాజయం. అంతకుముందు, కోల్‌కత నైట్‌రైడర్స్ బౌలర్లు వరుణ్ చక్రవర్తి (2/17), మోయిన్ అలీ (2/23) సహా పేసర్లు హర్షిత్ రానా (2/36), వైభవ్ అరోర (2/33) సమిష్టిగా మెరువగా.. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 151 పరుగులే చేసింది. ధ్రువ్ జురెల్ (33, 28 బంతుల్లో 5 ఫోర్లు), రియాన్ పరాగ్ (25, 15 బంతుల్లో 3 సిక్స్‌లు), యశస్వి జైస్వాల్ (29, 24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు.

**రాయల్స్ తడబాటు :**

సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తొలి మ్యాచ్‌లో 242 పరుగులు చేసిన రాజస్థాన్ రాయల్స్.. సొంతగడ్డపై పేలవ ప్రదర్శన చేసింది. టాస్ నెగ్గిన కోల్‌కత నైట్‌రైడర్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌గా వచ్చిన సంజు శాంసన్ (13) నిరాశపరిచాడు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (29) రెండు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదినా.. ఆశించిన వేగంతో పరుగులు సాధించలేదు. కెప్టెన్ రియాన్ పరాగ్ (25) మూడు సిక్సర్లతో రెచ్చిపోయాడు. కానీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మాయకు వికెట్ కోల్పోయాడు. నితీశ్ రానా (8), వానిందు హసరంగ (4)లు తేలిపోయారు. ధ్రువ్ జురెల్ (33) మిడిల్ ఆర్డర్‌లో కీలక ఇన్నింగ్స్ నమోదు చేశాడు. ఇంపాక్ట్ ప్లేయర్ శుభమ్ దూబె (9) సైతం రాణించలేదు. టెయిలెండర్ జోఫ్రా ఆర్చర్ (16) చివర్లో రెండు సిక్సర్లతో రాయల్స్‌కు గౌరవప్రద స్కోరు అందించాడు. పిచ్ నుంచి బ్యాటర్లకు అనుకూలత ఉన్నప్పటికీ.. రాజస్థాన్ రాయల్స్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. కోల్‌కత నైట్‌రైడర్స్ స్పిన్నర్లు చక్కటి మాయజాలంతో రాయల్స్‌ను కట్టడి చేశారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు.

**పాల్గొన్న మండల అధికారులు**


టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుపై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కమిటీ ఏర్పాటుకు బాలల పరిరక్షణ విభాగము నుండి వచ్చిన అవుట్ రీచ్ వర్కర్‌ఎండీ లాల్ బి మాట్లాడుతూ 18 సంలోపు పిల్లలు,బడి బయట పిల్లలు బాల కార్మికులు, బాల్య వివాహములు, భిక్షాటన దత్తత చట్టపరంగా తీసుకొనుటకు గల నియమ నిబంధనలు అక్రమ దత్తత వల్ల కలిగే చట్టపరమైన చర్యలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసిల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ ఎవరైనా తల్లిదండ్రులు వారి పిల్లలకు బాల్య వివాహం జరిపినట్లైతే చట్టప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. ఎంపీడీవో రురావత్ రమాదేవి మాట్లాడుతూ పిల్లల హక్కులకు భంగం కలగకుండా గ్రామస్థాయిలో ప్రజలలో చైతన్యం తీసుకురావడంలో స్వచ్ఛంద సంస్థలు మరియు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె చందర్ మాట్లాడుతూ గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ప్రత్యేకించి బాల కార్మికుల విషయంలో మ్యాపింగ్ చేసుకుని పని చేయాలని అన్నారు. కమిటీ మూడు నెలలకు ఒకసారి సమావేశమై గ్రామ స్థాయిలో ఉన్న బాలల సంరక్షణ కమిటీల నుంచి వచ్చినటువంటి పిల్లలకు సంబంధించిన విషయాలపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ దానయ్య ఐకెపి ఎపిఎం సురేంద్ర బాబు, పోలీసు డిపార్ట్మెంట్ ఎస్వీ కోటారెడ్డి, స్వచ్ఛంద సంస్థ ఎఫర్ట్ సభ్యులు సురేష్, గురవమ్మ, రాణి, బాలికలు సింధు, లక్ష్మి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలు రావు..

(మొదటి పేజీ తరువాయి)..



పాలన సాగిస్తున్నామని చెప్పారు. అప్పుడే మీకు అంత అసహనం ఎందుకు?అని ప్రశ్నించారు. కడుపునిండా విషం పెట్టుకుని ఎందుకు మాట్లాడుతున్నారని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలనీ, ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి మంచి సూచనలివ్వాలని కోరారు.

**గతంలోని రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా?**

రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయని జోరుగా ప్రచారం చేస్తున్నారనీ, వీరు (బీఆర్ఎస్ నేతలు) హడావిడి చేసినంత మాత్రాన ఎన్నికలు రాబోవని సీఎం తేల్చి చెప్పారు. 2028లోనే ఎన్నికలొస్తాయని తెలిపారు. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా.. ఉప ఎన్నికలు రాలేదని గుర్తు చేశారు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ప్రశ్నించారు. గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడూ ఆచరిస్తున్నామని తెలిపారు. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దనీ, ఏ ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. తమ దృష్టి ఉప ఎన్నికలపై లేదనీ, రాష్ట్రాభివృద్ధిపైనే తమ ధ్యాసంతా ఉందని తెలిపారు. బీఆర్ఎస్‌లో కొందరి మధ్య ఉన్న పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోందని ఎద్దేవా చేశారు. 'మమ్మల్ని బదనాం చేసినంత మాత్రాన మీరు మంచి వారు కాలేరని చెప్పారు. తాము వివక్ష చూపబోమనీ, అది తమ విధానం కాదని తెలిపారు. డాంబికాలతో తమ ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టలేదని స్పష్టం చేశారు. చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తామన్నారు.

**ఆ భూమిలో గుంటనక్కలున్నాయి..**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూములను ప్రభుత్వం అమ్మబోతుందంటూ వస్తున్న వార్తలపై సీఎం మాట్లాడుతూ ఆ భూమి కోసం గుంటనక్కలు పొంచి ఉన్నాయనీ, వాటికి గుణపాఠం చెబుతామని సీఎం ఈ సందర్భంగా హెచ్చరించారు. రాష్ట్రాభివద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 25 ఏండ్ల కింద బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారని వివరించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదన్నారు. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఆ భూములను ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ పరిశ్రమలను విస్తరించాలనుకుంటున్నామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా? వద్దా? హరీశ్‌రావు సమాధానం చెప్పాలని నిలదీశారు. రేడియల్ రోడ్లు వేయాలా? వద్దా? చెప్పాలన్నారు. అభివద్ధి కోసం భూములు సేకరించాలా? వద్దా? ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా? వద్దా? అంటూ సభ్యులను నిలదీశారు. కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్‌లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరో అందరికీ తెలుసన్నారు. ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిది? అని ప్రశ్నించారు. మీ కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోబోమని స్పష్టం చేశారు. అభివృద్ధి, భూసేకరణ విషయంలో అడ్డుపడొద్దని సూచించారు. పరిహారం ఎలా ఇవ్వాలో సూచనలు చేయాలన్నారు. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప.. ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదని చెప్పారు. మల్లన్న సాగర్ లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసులు వేయించింది, పార్టీలో చేర్చుకున్నది వాళ్లేనని(బీఆర్ఎస్) తెలిపారు. 'మేం వివక్ష చూపం.. ఉత్తుత్తి బడ్జెట్.. ఊదరగొట్టే బడ్జెట్ మేం పెట్టలేదు. చేసిందే చెబుతాం.. చేసేదే చెబుతాం. గతంలో కాగితాల మీద బడ్జెట్ పెట్టారు. కాగ్ మొట్టికాయలు వేసినా వారు మారలేదు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కుప్పకూలిన భవనం

**భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం కూలి.. ఇద్దరు మృతి**

**శిథిలాల కింద చిక్కుకున్న మరికొంత మంది**

**కాపాడండి అంటూ ఆర్తనాదాలు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భద్రాద్రి రామాలయానికి అతి సమీపంలో ఉన్న వీధిలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కూలి ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. మరో నలుగురు శిథిలాల కింద ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అర్చకత్వం చేసుకునే ఓ వ్యక్తి ఈ నిర్మాణాలు చేపట్టినట్లు సమాచారం. శిథిలాలు తొలగిస్తేనే కానీ ప్రమాద తీవ్రతను చెప్పలేమని అధికారులు అంటున్నారు. శిథిలాల తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధిలో అతి తక్కువ స్థలంలో ఆరు అంతస్తుల భవనం నాసిరకంగా నిర్మించడమే కారణంగా తెలుస్తోంది. నిర్మాణంలో ఉన్న ఈ భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో శిథిలాల కింద చిక్కుకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. పాత భవనం పునాదలు మీదే ఆరు అంతస్తులు నిర్మించడంతో ఈ సంఘటన చోటుచేసుకుందని తెలుస్తోంది. శ్రీపతి నేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో విజయ కనక దుర్గా భవాని ఆలయం, అనుబంధ భవనాన్ని గత నాలుగేళ్లుగా నిర్మిస్తూనే ఉన్నారు. మూడేళ్ల క్రితం ఈ భవన నిర్మాణానికి పంచాయతీ అధికారులు ఆటంకం తెలిపినా భవన యజమాని అధికారులను మేనేజ్ చేసి నిర్మాణం కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యక్ష సాక్షుల సమాచారం ప్రకారం%ొ% భవనం కూలిపోయే సమయంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని తెలిసింది. వారిలో ఒకరు తాపీ మేస్త్రీ ఉపేందర్ (40) కాగా మరో ఇద్దరు కూలీలు అని తెలుస్తోంది. అయితే, బుధవారం రాత్రి ఎనిమిది గంటల వరకు కూడా ఒక్క మృతదేహం కూడా బయటకు తీయలేదు. శిథిలాలను తొలగిస్తే ఎంతమంది మృతి చెందారనేది తెలిసే అవకాశం ఉంది. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్‌రాజు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి శిథిలాలు తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారు.

## భూభారతితో ఎన్నికలకు వెళ్తాం

(మొదటి పేజీ తరువాయి)..


ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత సర్కార్ ఎలా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసని, కొ త్తగా వాళ్ల భవిష్యత్తు, అభ్యున్నతిపై బీఆర్ఎస్ పార్టీ మా ట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వీఆర్ఏలు కావాలని ప్రజలే అడుగుతున్నారని, ఆ వ్యవస్థను మళ్లీ త్వరలోనే తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ వి షయంలో బిఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని అ న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో వీఆర్ఏ, వీఆర్వోలకు ప్రత్యేక గౌరవం ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

## మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)..

ఈసారి జరిగే మంత్రివర్గ విస్తరణలోనైనా న్యాయం చేయాలని కోరు తూ టీపీసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు లేఖ రాసినట్టు తెలిపారు. తమ సామాజిక వ ర్గానికి మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించడానికి చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినట్టు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ మీడియాకు తెలిపారు.

**మంత్రి పదవి అయినా ఇవ్వండి : మాదిగ ఎమ్మెల్యేల డిమాండ్**



తెలంగాణలో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలనితమ వినతి పత్రంలో అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంటరీ ఎన్నికల్లో రాష్ట్రంలో నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ నియోజకవర్గాలలో మాదిగ సమాజానికి ఒక్క సీటు కూడా కేటాయించలేదని గుర్తు చేశారు. ఆ జిల్లాల్లో మాదిగ సమాజం పెద్ద సంఖ్యలో ఉందని తెలిపారు. ఇటీవల ఎంఎల్ఏ కోటా ఎంఎల్‌సి ఎన్నికల్లో కూడా మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేదని చెప్పారు. తాము ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నామని, కానీ తమ సామాజికవర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో తమ జనాభా ప్రకారం తగినంత ప్రాతినిధ్యం లేదని వాపోయారు. తాము ఏ వర్గానికి వ్యతిరేకం కాదు అని, తమ జాతికి సరైన ప్రాతినిధ్యం కావాలని స్పష్టం చేశారు. మాదిగ సమాజం నుంచి ఒక మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## 'కమీషన్ల'పై దద్దరిల్లిన సభ!

(మొదటి పేజీ తరువాయి)..

ప్రత్యారోపణలు క్షమాపణల డిమాండ్లు.. ఇటు కాంగ్రెస్..అటు బీఆర్ఎస్ సభ్యుల పోటాపోటీ నినాదాలు తీవ్ర ఉద్రికత్తలకు దారితీసింది. భట్టి క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద దూసుకెళ్లారు. అక్కడ ముందుకెళ్లకుండా మార్షల్స్ అడ్డుగోడగా నిలబడ్డారు. కూర్చుంటేనే మైకు ఇస్తానని ప్యానల్ స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేయడంతో '30 శాతం కమీషన్ సర్కార్ డౌన్..డౌన్..30 శాతం కమీషన్ సర్కార్ డౌన్‌డౌన్' అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేసుకుంటూ బయటకు వెళ్లి పోయారు. అనంతరం అసెంబ్లీలోకి ప్రవేశించే ద్వారం వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు.

**30 శాతం కమీషన్ సర్కార్ : కేటీఆర్**

బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్ మాట్లాడుతూ..'సభలో విశేష అనుభవమున్న, ఉన్నత పదవులను అలంకరించిన మిమ్మల్ని అడుగుతున్నా. రికార్డులు తెప్పించండి. మంత్రులు అన్ని సార్లు జోక్యం చేసుకోవడమేంటి అధ్యక్షా. ఎసెన్స్ ఆఫ్ డెమెక్రసీ సార్. కాంగ్రెస్ నుంచి 53 మంది కొత్త సభ్యులున్నారు. డిస్కర్షన్, డిబెట్, డిసెంట్ ఉండాలి. ప్రతిపక్షంగా ప్రభుత్వం చేస్తామని చేయని వాటిని ఎత్తిచూపుతాం. అలవుగాని హామీల గురించి అడుగుతాం. మంత్రులకు దయచేసి చెప్పండి. ఎక్కువ ఇన్వాల్వ్ కావొద్దని చెప్పండి. చెప్పాలనుకుంటే మేం కూడా చెప్పొచ్చు. 30 శాతం కమీషన్ సర్కారు అని వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నరు. 20 శాతం కమీషన్ అడుగుతున్నారని కాంట్రాక్టర్లు సచివాలయంలోనే ధర్నాలు చేస్తున్నారు' అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులంతా లేచి ముందుకొచ్చారు.

**30 శాతం కమీషన్ నిరూపించు.. లేకుంటే సభకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

30 శాతం కమీషన్లు ఎక్కడ తీసుకున్నామో కేటీఆర్ నిరూపించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. లేదంటే రాష్ట్ర ప్రజలకు, సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాము బాధ్యతతో రాజకీయాల్లోకి వచ్చామనీ, తాడితపీడిత, అణగారిన వర్గాల వారి పక్షాన నిలబడ్డామని చెప్పారు. 'మీలాగా రాష్ట్రంపై పడి అడ్డగోలుగా దోచుకోలేదు. మీరు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సభ్యులు మాట్లాడేటప్పుడు నిబద్ధతతో, ఒళ్ళు దగ్గర పెట్టుకునే మాట్లాడాలి. మైకు దొరికింది గదా అని ఏది పడితే అది మాట్లాడితే చెల్లుబాటు అవుతుంది అనుకుంటున్నారా?' అంటూ ప్రశ్నించారు. మాట్లాడే ప్రతి మాట జాగ్రత్తగా ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. డిస్కర్షన్, డిబేట్ అంటూనే ప్రతిమాటా అబద్ధం చెబితే ఎలా అని నిలదీశారు. '40,000 కోట్ల పనులకు సంబంధించిన బిల్లులు మీరు పెండింగ్లో పెట్టి పోయారు, మీ పాపం వల్ల మొత్తం లక్ష కోట్ల బిల్లులు పెండింగ్లో పడ్డాయి. పనులు చేసిన వాళ్లు బిల్లులు రాక సచివాలయం చుట్టూ రోజూ తిరుగుతున్నారు. దానిపైనా అసత్య ప్రచారం చేయడం తగదు' అన్నారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పేరిట అడ్డ గోలుగా ప్రకటనలు ఇచ్చామని అబద్ధాలు మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. రాష్ట్రం నుంచి సివిల్ సర్వీస్ పరీక్షల్లో ప్రిలిమ్స్ పాసై దరఖాస్తు చేసుకున్న పేదలకు లక్ష రూపాయల సహాయం, మెయిన్స్ అర్హత సాధించి ఢిల్లీలో ఇంటర్వ్యూలకు ప్రిపేర్ అయ్యే రాష్ట్ర అభ్యర్థులకు మరో లక్ష రూపాయలు ఇచ్చి ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు. వారు సివిల్స్ సర్వీసులో ఉంటే భవిష్యత్తులో రాష్ట్రానికి మేలు చేసే అవకాశం ఉంటుంది కదా? రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతారు కదా? ఇలాంటి మంచి పథకం మీద అలా మాట్లాడటం తగదని హెచ్చరించారు. కేటీఆర్ వ్యాఖ్యల్ని రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు ప్యానల్ స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రకటించారు. ఇతర సభ్యుల మాటల్లోనూ అన్‌పార్లమెంట్ పదాలుంటే తొలగిస్తామని హామీనిచ్చారు. బీఆర్ఎస్ సభ్యులు '30 శాతం కమీషన్ సర్కార్ డౌన్ డౌన్%ొ%30 శాతం కమీషన్ సర్కార్ డౌన్‌డౌన్' అంటూ నినాదాలు చేసుకుంటూ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066